పాతనగలను

బంగారు వెండిసామానులు, వజ్రాలు మొదలయినవి మేము కొనెదము. బజారుధరప్రకారము క్యాషు యిచ్చెదము. రిపేరు చేసి, మెరుగునేసి, క్రొత్తదానిమాదిరి చేసియిచ్చెదము.

జగన్నాథ్స్ జ్యూయలరి యెక్స్‌చేంజి,
236, ఫ్రైనాబజారురోడ్డు, మేడపైన, మదరాసు

Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

300094

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY. 13-3-1945 No, 281

జర్మన్ ప్రజలకు హిట్లర్ హెచ్చరిక

తిరిగి '1918' రాదని విశ్వాసం

"పట్టుదలతో శత్రువును ప్రతిఘటించాలి"

లండన్, మార్చి 11: జర్మనీలో ఈ రోజు వీరదినోత్సవం జరిగింది నాజీనియంత హిట్లర్ ఈ సందర్భంలో ఒక ప్రత్యేక సందేశాన్ని అందజేసినట్లు జర్మన్ వార్తా సంస్థ ప్రకటన తెలియజేస్తున్నది ఈ సందేశంలోని వివరాలు: "ధనిక వాదానికీ, బోల్షివిజమునకు మధ్యజరిగిన ఒడంబడిక ఫలితంగా యూరప్‌ఖండానికి ప్రస్తుతం ప్రమాదం ఏర్పడింది. మిగతా ప్రపంచానికి చూచాయగానైనా తెలియకుండా రహస్యా, యూరప్‌ఖండ విధ్వంసానికి ఎంత బ్రహ్మాండమైన ఆయుధాలన్ని నిర్మించినన్నదీ ఈ యుద్ధాల్లో స్పష్టపడింది ఈ పక్షానచేరిన "మిత్రరాజ్యాలన్నీ" నీచంగా మోసం చేసినప్పటికీ, జర్మనీ ఇప్పటికి బాబాపు ఆరున వత్సరాలనుంచీ హోరాహోరీగా ప్రతిఘటనసాగించి అపూర్వ విజయపరంపరను సాధించింది. అదృష్టం మనకు ప్రస్తుతానికి ఎదురు తిరిగినట్లు కనిపించినప్పటికీ, దీక్షాబలంతో, సహన భావంతో, సంకల్పశుద్ధితో పనిచేసినట్లయితే, ఇదివరకు మాదిరిగానే ఇప్పుడు కూడా పరాజయాలను సఫలంగా అధిగమించగలమని నా నిశ్చితాభిప్రాయం.

మన పాతచరిత్ర మనలను ఏలాంటి పరిస్థితిలో పెట్టిందో, మన భావసంతతిని మరి అందుకు ఏమాత్ర భిన్నంగాని పరిస్థితిలో పెట్టాలని నా నిర్ణయం. ఈ నిర్ణయానికి ఇక తిరుగులేదు. మనవారందరూ ఈ నిర్ణయానికి కట్టుబడి అచంచల దీక్షాబల తో కృషిచేయవలసివున్నది. 1918 నాటి పరిస్థితి తిరిగి ఎన్నటికీ ఏర్పడకూడదు. మనం ఈ లక్ష్యంతో పనిచేయకపోయినట్లయితే, జర్మనీ గతి ఏమవుతుందో మనకందరికీ తెలిసినవిషయమే విజయోన్మత్తులైన మన శత్రువులు జర్మన్ జాతిని సమూలంగా నాశనం చేస్తామని బాహాటంగా ప్రకటిస్తున్నారు. సాధారణసైన్య సమీకరణను జర్మనీలో ప్రారంభించిన పదోవార్షికోత్సవం ఇది. ఈ సందర్భంలో నేను ఇచ్చే ఉత్తర్వు ఒకేఒకటి. ఎన్నిప్రమాదాలు ఎదురైనప్పటికీ వజ్రసంకల్పంతో వాటిని ప్రతిఘటించి మనజాతకచక్రాన్ని మార్చుకోవాలన్నదే ఈ ఉత్తర్వు. దీన్ని ఉల్లంఘించడానికి ఎవరైతే, ప్రయత్నిస్తారో వారందరినీ సమూలంగా సంహరించడం కూడా చాలా ముఖ్యం. ఎవరికి ధైర్యస్థైర్యాలు వుండవో వారికి పరాజయంతప్పదని చరిత్ర చాటుతున్నది. యెవరు సుస్థిర సంకల్పబలంతో తమకు తాము సహాయం చేసుకుంటారో, వారికే భగవంతుడు కూడా సహాయపడతాడని కూడా మనకు తెలిసిన సంగతే. ఆంచేత, మన లక్ష్యం మిటో, మన విధ్యుక్త ధర్మ మేమిటో అందరికీ స్పష్టంగా బోధపడుతూనే వున్నది; పర్యవసానంగా శత్రువు నిర్వీర్యుడై, పతనమయేవరకు ప్రతిఘటించి, దెబ్బతీయడమే మన లక్ష్యం.

జర్మనులు మహాత్తరమైన జాతికి చెందినవారు. అంతిమ విజయం తమదేనే నమ్మకాన్ని వదలకుండా జర్మనులు తమ విధ్యుక్తాన్ని స్థిరసంకల్పంతో నెరవేర్చినట్లయితే, సర్వశక్తి సంపన్నుడైన భగవంతుడు కృపాకటాక్షం తప్పక లభిస్తుంది ముమ్ముందు కీడే వస్తుందో, మేలే వస్తుందో ననే సంకోచం ఏమాత్రం లేకుండా మన కార్యక్రమాన్ని మనం సాగించాలి."

జపాన్ మంత్రి బెదరింపు

'మా దేశంమీదికివస్తే దెబ్బతింటారు'

(అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్)

లండన్, మార్చి 11: "అమెరికనులు మన దేశంపై దండయాత్ర జరపాలని చూస్తున్నారు. కాని అందులోవారు ప్రయత్నించి ఒట్టయితే మనచేతుల్లో గట్టిదెబ్బ తినడం నిశ్చయం" అని జపాన్ ప్రధాని తోజో టోకియోలో విలేకరులతో మాట్లాడుతూ అన్నాడని జర్మన్ వార్తాసంస్థ ప్రకటించింది.

జపాన్‌రక్షణకు కోస్తాఅంతటా గట్టి కట్టుదిట్టాలు జరిగాయనీ, ప్రజలు ఒక్కమాటమీద ఉన్నారనీకూడా అతడన్నాడట.

ఉద్ధముత్రి సుగియామా మాట్లాడుతూ, మనదేశ ప్రజలందరూ స్వదేశరక్షణకు ప్రాణాలర్పించడానికి సిద్ధంగా ఉన్నారనీ, యుద్ధం అటో ఇటో తేలే తరుణం కట్టస్థితిందనీ అన్నాడట.

చాంగ్-మౌంట్‌బాటన్ సమావేశము

సమరవ్యూహనిర్మాణం గురించి మూడు రోజులు సమాలోచనలు

[అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్]

చుంగ్‌కింగ్, మార్చి 11: ఆగ్నేయ ఆసియా సర్వసేనాని లూయీ మౌంటు బాటన్, మార్షల్ చాంగ్‌కైషేక్ ఆహ్వానం మీద ఇక్కడికి వచ్చి మూడు రోజులు జపాన్‌పై హెచ్చింపవలసిన యుద్ధవ్యూహం విషయమై చర్చించినట్లు ఇప్పుడు ప్రకటితమైంది. సంప్రతింపుల విషయమై ప్రకటన చేయ మౌంట్ బాటన్ ప్రభువు నిరాకరించినారు.

సరిహద్దురాష్ట్ర మంత్రివర్గం వోటమి

శాసనసభలో ప్రతికూలపక్షం గెలుపు

పెషావరు, మార్చి 12: పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రి ఎస్.ఎల్.లో ఔరంగజేబు ఖాన్ (ముస్లింలీగు) మంత్రివర్గంమీద తేబడిన విశ్వాసరాహిత్య తీర్మానం అధిక సంఖ్యాకులచేత ఆమోదించబడింది. తీర్మానానికి అనుకూలురు 24 గురు. ప్రతికూలురు 18 మంది.

పశ్చిమరంగంలో తిరిగి ప్రశాంతత

రైన్‌తూర్పుగట్టున కొత్తముట్టడులకు మిత్రసేనల సన్నాహాలు

(అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్)

మాంట్గామరీ ప్రధాన కార్యాలయం, మార్చి 11: జర్మన్లను వెసెల్ స్థావరం నుంచి వెళ్లగొట్టడంతో కెనడా, అమెరికాబలగాలు రైన్ పడమటి గట్టున చేసిన యుద్ధం పూర్తి అయింది. ఇక నదినిదాటడమే తరవాయి. ఇది ఎక్కడ, ఎప్పుడు యెట్లు జరుగుతుందో చెల్లడించడానికి వీలులేదు. కాని ఆఖరి దెబ్బకు మంచి సన్నాహాలు జరుగుతున్నాయి.

నిజ్‌మెజెన్‌నుంచి వెసెల్‌వరకూ గల 40 మైళ్ల రంగంలో జరుగుతున్న సన్నాహాలు జర్మన్లకు తెలియకుండా దట్టమైన పొగతెరను ఉపయోగిస్తున్నారు.

అమెరికా 8 వ సైన్యం కాబ్లెంజ్ సమీపంలోకి చేరింది. 4 వ సైన్యం నగరానికి ఒక మైలులోకి చేరింది. కాబ్లెంజ్ దిగువను మోసెల్లే నదిమీదినుంచి జర్మన్లను తరిమివేయడమైంది.

అమెరికన్ 27 వ కాల్బలదళం బిట్‌బర్గుకు 18 మైళ్లల్లోకి చేరింది. 5 వ సైన్యం ఇక్కడికి ఈశాన్యాన 20 మైళ్లల్లో ఉన్న గిల్లెన్ ఫీల్డును పట్టుకొన్నాయి

ఫీల్డుమార్షల్ వాన్ రుండ్‌స్టెడ్ కెనడా మొదటి సైన్యం కొట్టవున్న దెబ్బను దృష్టిలో పెట్టుకొని రైన్‌తూర్పు గట్టున ఉన్న తన సేనలనూ, కవచదళాలనూ, శకటబలగాలనూ కదలిస్తున్నాడు.

పశ్చిమరంగంలో మళ్లీ చెడి చప్పుడూ లేని పరిస్థితి ఏర్పడిందనీ ఇకి తుపాను రావడానికి ముందు సముద్రం శాంతించడం మాదిరిదే అనవచ్చుననీ రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాశాడు.

రైన్‌తూర్పు గట్టుమీది అమెరికన్ల స్థావరంలోని కవచదళాలు లింజ్‌కు చిక్కి జానగల హాన్నిక్‌జెన్ నగరమధ్యకు చేరాయని జర్మన్లు ప్రకటించారు.

రెమెజెన్ ప్రాంతంలో అమెరికన్లు ఈ మధ్యాహ్నం తమ స్థావరాన్ని విస్తరించుకొన్నారు.

జెయిలుమార్పుకు కార్యవర్గ సభ్యులప్రాతికూల్యం

'స్వరాష్ట్రాలకుపోయి ఏకాంతంఅనుభవించేకంటే ప్రస్తుతస్థితే మేలు'

అహమ్మద్‌నగర్, మార్చి 11: అహమ్మద్ నగర కోటనుండి తమ తమ రాష్ట్రములకు మార్పు సూచనకు అచ్చట నిర్బంధంలో నున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు అయిష్టము తెలియజేసినట్లు నమ్మకముగా తెలియుచున్నది. తమలోడి వర్కింగ్ కమిటీ సభ్యుల సాహచర్య భాగ్యము తమకు లేకుండ పోవునను కారణమునను, ఇతర చెరసాలలలో ఒంటరిగా నుండవలసి వచ్చుటచేత తమ కష్టములు హెచ్చునను కారణమునను వారు చెరసాల మార్పుకు అయిష్టము తెలియజేసిరి.

సర్ విజయ అస్వస్థత

శాశి, మార్చి 11: మూడు సెలలనుండి జబ్బుగానున్న విజయనగరం మహారాజకుమార్ సర్ విజయ ఎమ్. ఎల్. ఏ; గారికి జబ్బు మరల తిరగబెట్టినది. చికిత్సకై వారు టోక్యోకు బయలుదేరి వెళ్లిరి.

(ఆ. ప్రె.)

కోల్‌బర్గ్: రష్యన్లప్రవేశం

డాన్జిగ్‌మార్గంలో జర్మన్ల తీవ్రప్రతిఘటన

బర్లిన్, మార్చి 11: సోవియట్ సేనలు కోల్‌బర్గ్‌లోకి చొరబడ్డాయనీ, పట్నాన్ని చుట్టుముట్టాయనీ జర్మన్ వార్తాసంస్థ ప్రకటించింది.

పడమటిప్రష్యాలో జర్మన్లు గ్డిన్యా, డాన్జిగ్‌ల మీదికి పరుగిడుతున్న రష్యన్ టాంపులంగా లను అడుపరిచాయి.

మార్షల్ రుకోసోవ్ సేనలు స్టెటిన్ సమీపంలోని ఆల్టడామెపట్ట ఆఖరియుద్ధం చేస్తున్నాయి. స్టెటిన్‌పై రష్యన్లు అగ్నివర్షం కురిపిస్తున్నారు.

మార్షల్ రోకస్సవస్కీ సేనలు ఇంగాక్ రోజులోగ్డిన్యా, డాన్జిగ్‌ల మధ్య యొక్కడో ఒక చోట బాల్టిక్ సముద్రతీరానికి చేరుతాయని రాయిటర్ విలేఖరి వ్రాశాడు. ఈ సేనలు డాన్జిగ్ అఖాతం పడమటితీరానికి 10 మైళ్లలో వున్న న్యూస్టాట్ శివార్లలోకి చేరాయట గ్డిన్యాకు ఈప్రదేశం 15 మైళ్లలో వుంది.

బ్రెస్లాలో రష్యన్లు నగరమధ్యంలోకి చొచ్చుకుపోతున్నారు.

హంగరీలో ప్రవేశించేందుకు రష్యన్లు జునసని దాటే ప్రయత్నంలో జర్మన్లకు చాలా నష్టం కలిగింది.

శాన్‌ఫ్రాన్సిస్కో సభకు భారతదేశ ప్రతినిధులు

ప్రభుత్వనిర్ణయంపై కేంద్రశాసనసభలో అనధికారులవాయిదా తీర్మానాలు

న్యూఢిల్లీ, మార్చి 12: శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి అధికారవర్గప్రతినిధులను పంపాలన్న భారతప్రభుత్వనిర్ణయంపై చర్చ జరపాలని ఇవ్వాళ కేంద్రశాసనసభలో రెండు వాయిదాతీర్మానాలు వచ్చాయి. ఈ రెండింటినీ సభాధ్యక్షుడు సక్రమమైనవికావని త్రోసివేశాడు

మొదట తీర్మానాన్ని శ్రీ గోపాల్ దేశముఖ్ ప్రవేశపెట్టాడు.

రెండవ తీర్మానాన్ని శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రవేశపెట్టాడు. ప్రజల తరపున అనధికారవర్గ ప్రతినిధులు లేకుండా ప్రభుత్వంవారు ప్రతినిధివర్గాన్ని యెంచడాన్ని చర్చించాలని ఆయన ఆ తీర్మానంలో కోరాడు.

అధ్యక్షుడు ఈ తీర్మానాలు అక్రమమైనవని నిర్ణయించకముందు సభలో చర్చ జరిగింది. శ్రీ కృష్ణమాచారి మాట్లాడుతూ, ఇవ్వాళ ప్రచురితమైన ప్రకారం ఈ ప్రతినిధులను గవర్నర్ జనరల్ యెంచాడని తెలుస్తోంది. కనుక ఈ విషయమై చర్చించడానికి సభకు హక్కుందన్నాడు

తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, ఇటువంటి సందర్భాలలో ప్రతినిధులను ఎంచే భాగ్యత చట్టసమ్మతమైన ప్రభుత్వానిదేనని, ఇటువంటి విషయమై ఇదివరలో ఒకసారి అధ్యక్షుడు నిర్ణయించుండనీ విదేశ వ్యవహారాల కార్యదర్శి సర్ ఓలోఫ్ కారో అన్నాడు.

బ్రిటిషు ప్రభుత్వంవారు తమ తరపున ఈడెన్‌నూ, ఆయనే ఎంచుకొన్నారనీ, అంటే ప్రభుత్వప్రతినిధీ, ప్రతిపక్ష ప్రతినిధీకూడా ఉన్నారన్నమాట అనీ అధ్యక్షుడు అడిగినప్రశ్నకు ప్రత్యుత్తరంగా శ్రీ కృష్ణమాచారి అన్నాడు.

సమావేశానికి హాజరయ్యే వారందరూ మంత్రుల హోదాకలవారై ఉండాలన్న విషయాన్ని ముఖ్యంగా గమనించాలని సర్ కారో అన్నాడు.

అమెరికా ప్రతినిధి వర్గంలో ప్రభుత్వేతర పక్షపులుకూడా ఉన్నారని శ్రీ కృష్ణమాచారి అన్నాడు.

బ్రిటిషు సామ్రాజ్యస్థదేశాలకూ, అన్యదేశాలకూ గల రాజ్యాంగ విభేదాలపై చర్చించడంవల్ల ప్రయోజనంలేదు సర్ కారో అన్నాడు.

అధ్యక్షుడు: ఇటువంటి ప్రతినిధివర్గంలో అనధికారవర్గ ప్రతినిధులను నియమించడానికి ప్రభుత్వానికి పూచీ ఏముంది?

కృష్ణమాచారి: అటువంటి దేమీలేక పోవచ్చు. కాని ఇటువంటి వాటి విషయమై చర్చించే హక్కు ఈ సభకున్నది.

ఆమోదిత ప్రతినిధి వర్గాన్ని ఎంచుకోవడం ప్రభుత్వం భాగ్యత అనీ, వారు బ్రిటిషు సామ్రాజ్యంవారు కూడాలుగా అవలంబించే పంథానే తొక్కారనీ కనుక ఈ తీర్మానాలు సక్రమమైనవికావనీ అధ్యక్షుడు నిర్ణయించాడు.

కోతతీర్మానం గెలుపు

దేశంలో బట్టనూలు పరిస్థితిని గురించి చర్చించాలని సోషలిస్టుపార్టీవారు ప్రతిపాదించిన కోతతీర్మానం నెగ్గింది. అనుకూలంగా 18, ప్రతికూలంగా 43 ఓట్లు వచ్చాయి.

బొంబాయి లేబర్ ఫెడరేషన్‌వారి తీర్మానం

షోలాపూర్ మార్చి 11: శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి అధికారవర్గంనుంచే ప్రతినిధులను పంపాలని భారతప్రభుత్వంవారు చేసుకొన్న నిర్ణయం పట్ల అసంతృప్తి వెల్లడిస్తూనూ, అనధికారవర్గాలనుంచికూడా ప్రతినిధులను పంపాలని కోరుతూనూ బొంబాయి రాష్ట్ర లేబర్ ఫెడరేషన్ వారు తీర్మానించారు. ఈ ఫెడరేషన్‌వారి రెండవ సాంవత్సరికోత్సవ సమావేశం ఇప్పుడు ఇక్కడ జరుగుతోంది.

భారతప్రతినిధులు

న్యూఢిల్లీ, మార్చి 11: ప్రభుత్వమువారు ఈ క్రింద ప్రకటన గావించుచున్నారు:

ప్రపంచ భద్రతా సంస్థ నిర్మాణ సందర్భమున త్వరలో లండను, సాన్‌ఫ్రాన్సిస్కోలలో జరుగు సభలలో వెల్లడినపదని ఇండియా ప్రభుత్వమువారికి ఆహ్వానము వచ్చినది. ఈ సభలలో భారతదేశ ప్రతినిధులుగా నుండుటకు గవర్నరు జనరలు – ఇన్‌కాన్సిలు గౌ॥ సర్ రామస్వామిమొదల్యారుగారిని, సర్ ఫిరోజ్ ఖాన్‌నూను గారిని ఎంచుకొనియున్నారు.

[వీరుభయులూ ప్రతినిధులుగా వెళ్లెదరని మా న్యూఢిల్లీ విలేఖరి పంపిన వర్తమానం మార్చి 9 వ తేదీ పత్రికలోనే ప్రకటించినాము]

రాజుగారి ప్రతినిధి ఆహ్వానముపై యూడవ ప్రతినిధిగా నుండు సర్ వి. టి. కృష్ణమాచారిగారు అంగీకరించియున్నారు. ఈ రాయబారవర్గమునకు గౌ॥ సర్ రామస్వామిమొదల్యారుగారు నాయకులుగా నుందురు.

చుంకింగులో భారతప్రభుత్వ ఏజంటు జనరలుగా నున్నట్టియు, ప్రస్తుతం సెలవుపై భారతదేశములోనున్న గౌ॥ శ్రీ కే పి ఎస్. మెనాన్‌గారు రాయబారవర్గ కార్యాలయాధిపతిగా నుందురు.

"రష్యా, పోలాండు రాయబారాలు"

రోమ్, మార్చి 11: పోలాండు ప్రభుత్వానికీ, పోలాండు మధ్య రాయబారాలు జరుగుతున్నవనే వార్త నిజంకాదని పోప్ నగర ప్రకటన తెలియజేస్తున్నది.

మాండలేయుద్ధం ఆఖరిదశలో పడింది

డఫ్రిన్‌కోటవద్ద భయంకరయుద్ధం

ఆ.ఆ.సై. కార్యాలయం, మార్చి 11: మలమల మాడ్చే ఎండలో, నుదుటలు రేగుతున్న దుమారంలో మిత్రసేనలు డఫ్రిన్ కోటపై ముట్టడి ప్రారంభించాయి. మాండలేలో జపాన్‌వారి ప్రతిఘటనకు ఈ కోట కేంద్రంగాఉంది. కోటచుట్టూ ఎత్తైనగోడలూ, వాటికి దిగువ అగడ్తా ఉన్నాయి. మిత్రసేనలు అతి ఆధునాతన ఆయుధాలను ఉపయోగిస్తున్నప్పటికీ పన్నుతున్న వ్యూహాలుమాత్రం మధ్యయుగం నాటి యుద్ధాలప్పటి నాటికి మల్లేనే ఉంటున్నాయి. ఈకోట ప్రజాబల్యం ఒక చదరపు మైలుంది. ఉత్తర, పడమటి, తూర్పు దిక్కులలో ద్వారాలున్నాయి. ఇప్పుడు యుద్ధం చాలాభాగం ఉత్తరపు ద్వారంవద్ద జరుగుతోంది.

మిత్రసేనలు అగడ్తలోకి దిగి అగడ్తలోకి పోబోయాయిగాని, జపాన్ వాళ్లు మరతుపాకులు ఉపయోగించడంవల్ల వెనక్కి తగ్గవలసివచ్చింది.

19 వ దళబలగాలు మాండలే మధ్యభాగానికి తోసుకుపోతున్నాయి. ఈనగరానికై జరుగే యుద్ధం ముగియవస్తున్నట్లే యెంచుతున్నారు.

జపాన్ వాళ్లు మైదానపడిన గాయపరాన్నుంచి తెప్పిల్లుగొని శీఘ్రంగా ప్రతిఘటిస్తున్నారు. జపాన్ వాళ్లు బర్మా వారగుస్తలంవారిని పుటబాంబులవల్ల వాళ్లిని కనుకోకపోవడం కష్టంగా వుంది. ఒకోసారప్పుడు వాళ్లు బౌద్ధ ప్రచారకులు మాదిరిగా కూడా వేషాలువేసుకొని కనపడుతున్నారు.

గంటలపంచాంగం

తారణ సం॥ ఫాల్గున బ॥ చతుర్దశి 1945 సం॥మార్చి 13 మంగళవారం సుం॥ సూ॥ ప 1-9 శే॥ సా॥ 5-38 వర్జ్యం రా॥ 11-38 మొ॥ 1-8 కు అమా॥ తర్పణం. బ॥ అమా॥ మార్చి 14 బుధవారం బు॥ అమా॥ ప 10 55పూ॥ శే॥ సా॥4-8వర్జ్యం రా॥ 12-58 మొ॥ 2 27 వరకు

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఫాల్గున బ॥ చతుర్దశి మంగళవారము

ఇండియా: శాన్‌ఫ్రాన్‌సిస్కో

రాగల శాన్‌ఫ్రాన్‌సిస్కో సమావేశాన్ని గురించి చర్చిస్తూ గతవారం మే మిట్లాంటి విధంగా వ్రాశాము: "కామన్‌వెల్తు సభకరిగిన భారతప్రతినిధులు ఇట్టి స్వతంత్రాభిప్రాయాలు వెల్లడించడం బ్రిటిషు భారత ప్రభుత్వాలకు తలనొప్పిగా వుండక తప్పదు. ఈ మాసు శాన్‌ఫ్రాన్‌సిస్కో సమావేశానికి ప్రతినిధులను నియమించడంలో భారత ప్రభుత్వం వారు (తమ వుద్దేశం కొనసాగేటందుకు) ఇదివరలో కంటె ఎక్కువ మెలకువతో ప్రవర్తిస్తారని వూహించవచ్చు." భారత ప్రాతినిధ్యాన్ని గురించి మార్చి 7 తేదీ కేంద్ర శాసనసభలో విదేశాంగ కార్యదర్శి సర్ ఆలఫ్ కేరోగారిచ్చిన సమాధానం మా వూహ సరియైనదే నని ఖాయపరిచింది. భారతదేశం తరఫున శాన్‌ఫ్రాన్‌సిస్కో సభకు హాజరయ్యే భారత ప్రతినిధులలో అధికారేతరులు కొందరు వుందురా అని శ్రీ టి. టి. కృష్ణమాచారిగారడిగిన ప్రశ్నకు రోగారు సమాధానం చెబుతూ సభకు హాజరయ్యే వారంతా మంత్రి హోదా కలిగిన వారై వుండవలసి వుంటుంది కాబట్టి అధికారేతరులను నియమించటానికి వీలుండదు' అని స్పష్టపరిచారు. ఈ సూచనను అనుసరించి రాజప్రతినిధి కార్యవర్గసభ్యులైన సర్ ఆర్కాటు రామస్వామి ముదలియారు, సర్ ఫిరోజ్‌ఖాన్ నూన్‌గారలున్నూ, సంస్థానాల పక్షమున సర్ వి. టి. కృష్ణమాచారిగారున్నూ శాన్‌ఫ్రాన్‌సిస్కో సభాప్రతినిధులుగా నిర్ణయించబడినట్లు నేడు భారతప్రభుత్వంవారు ప్రకటించారు. భారతశాసనసభలో సర్ అలఫ్ కెరోగారి జవాబుగాని, ఇండియా ప్రభుత్వంవారి ప్రకటన ద్వారా తెలియచేయబడిన ప్రతినిధులపేర్లుగాని భారతీయులకు ఆశ్చర్యం కలగచేయనక్కరలేదు.

ఇదివరలో జరిగిన ప్రపంచ ఆర్థికమహాసభ, వాణిజ్యమహాసభ, కార్మికసభ మొదలైనవాటికి భారతదేశ ప్రతినిధులుగా వెడలిన ప్రతినిధులందరూ, కొంచెముగానో గొప్పగానో, భారతదేశముయొక్క హక్కులను గురించి నిర్భయంగా వాదించినారు. భారతీయుల హక్కులను గురించి వీరుచేసిన వాదనలుగానీ, భారతదేశం తరఫున అమెరికాలో వీరు గావించిన ప్రచారంగాని బ్రిటిషువారికి ఎంతమాత్రం రుచించలేదు. కామన్వెల్తుమహాసభకు ప్రతినిధులను ఎన్నడంలో భారత ప్రభుత్వంవారు చాలా జాగరూకత వహించి, మితవాదనాయకులుగా ప్రసిద్ధబడసినవారూ, ప్రభుత్వదృష్టిలో అవిశ్వసనీయులు నూ అగు సర్ మహమ్మద్ జఫరుల్లాఖాన్, సర్ బి. పి. సింగ్‌రాయి, సర్దార్ పణిక్కర్‌గార్లను నియోగించారు. కాని, సర్ జఫరుల్లా, సర్ సింగు ప్రభృతులు కావించిన అభిప్రాయ ప్రకటనలు భారత ప్రజలకు మోదాన్నీ, బ్రిటిషు భారత ప్రభుత్వాలకు అపరిమితమైన ఆశాభంగాన్నీ కలగజేసినవి. ఇంతవరకు జరిగిందేమో జరిగింది. ఇకమీదట మాత్రం పొరబడరాదని ప్రభుత్వంవారు గట్టిగా నిశ్చయించుకున్నట్లు తోస్తుంది. అధికారేతరులను ఎవరిని గానీ సమ్మటం అంతక్షేమంకాదు. అందు చేత, అధికార వాతావరణంలో పెరిగిన వారే గాక, నేటికీ ప్రభుత్వ భృత్యులై వుండి, వారి అడుగులకు మడుగులొత్తగలవారినిమాత్రమే భారత ప్రతినిధులుగా పంపటానికి నిర్ణయించుకొన్నారు. నేను ప్రకటితమైన ముగ్గురు అభ్యర్థులపేర్లు ఈ యోచనయొక్క ఫలితమే నని చెప్పవచ్చు.

ప్రభుత్వ పక్షపాతానికీ, ప్రజాక్షేమ ప్రతికూలవాదానికీ సర్. రామస్వామిముదలియారు, సర్. ఫిరోజ్‌ఖాను నూనుగార్లవి పెట్టిన పేర్లు. కొన్ని సమయములలో యూరోపియను సభ్యులే వీరికంటె మెరుగనిపించగలరు! ఊస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంలో అన్యాపదేశంగా కాంగ్రెసుపై చేసిన నేరారోపణలుగానీ, మొన్న కేంద్రశాసనసభలో సర్ జెర్‌మీ రేస్మన్‌గారిని సమర్థిస్తూ కావించిన మహోపన్యాసం గానీ, సర్ రామస్వామి మొదలియారుగారికి ఈ ప్రాతినిధ్య నాయకత్వానికి అర్హతను సంపాదించి పెట్టి వుండవచ్చు. రాజప్రతినిధి కార్యవర్గ సభ్యులు ప్రజల విశ్వాసానికి ఎంతమాత్రం పాత్రులుకారని భారత శాసనసభా వోటింగు ఫలితాల వల్ల—అనేకమారులు ప్రపంచానికి వెల్లడిచేయబడింది. సుప్రసిద్ధమైన పార్లమెంటరీ సంప్రదాయ పద్ధతి ననుసరించి ప్రజాప్రతినిధులు కారని ప్రత్యక్షంగా రుజువుచేయబడిన ఉత్తర క్షణాన వీరిని భారతదేశ ప్రతినిధులుగా అంతర్జాతీయశాంతి సభకు పంపడంలో గల ఔచిత్యాన్ని ప్రభుత్వంవారొక్కరే గ్రహించగలరు. భారత ప్రజలు మాత్రం వీరిని తమ ప్రతినిధులుగా ఎన్నటికిని భావించజాలరు.

భారతప్రాతినిధ్యంయాట ఎట్లావున్నా శాన్‌ఫ్రాన్‌సిస్కో సమావేశం బ్రిటను, అమెరికా, రష్యా మొదలైన పెద్దరాజ్యాల పెత్తనం కింద నిర్వహించబడవలసిందే గాని, చిన్నరాజ్యాలకూ, పరాధీన జాతులకూ ఈ సభద్వారా న్యాయం కలుగుతుందని తజ్ఞులనేకమంది నమ్మటం లేదు. బ్రిటను, అమెరికా ప్రభుత్వాల నిజోద్దేశాలను గురించి కార్మికపక్ష నాయకుడు హెరాల్డు లాస్కీగారి రిటీవలు ఈ విధంగా వ్రాశారు. సంప్రదాయసిద్ధమైన ఐరోపాను నిలవబెట్టిటందుకు బ్రిటిషుప్రధాని చర్చిలు ప్రయత్నిస్తున్నాడనీ, దనదినాభివృద్ధి కాంచుతున్న సోవియటురష్యాయొక్క ప్రతిష్ఠకు ప్రతీకారంగా మధ్యప్రాచ్యమునూ ఇండియానూ సంరక్షించుకొని, ఆ ద్వారా సామ్రాజ్య వ్యవహారాన్ని నిర్మించుతున్నాడనీ ప్రాస్టూలాస్కీగారు చర్చిలునుగురించి ఇంకా ఇట్లంటున్నారు: "అట్లాంటికు ప్రణాళికను అతడు (చర్చిలు) తన చేతులతో చంపివేశాడు. తాను అలవాటుపడిన ప్రజాస్వామిక పద్ధతులకు భంగం కలగజేసి పునర్నిర్మాణ విధానమేదైనప్పటికీ ఐరోపాఖండంలో అమలు జరగకుండా వుండేందుకు కృతనిశ్చయుడైవున్నాడు. చర్చిలు నిజంగా గొప్పవాడు; కాని గతించిన ప్రపంచానికి చెందినవాడే గాని, నూతనంగా అవతరించబోయ్యే ప్రపంచానికి చెందిన వ్యక్తి కాడని రోజు రోజుకూ స్పష్టమవుతున్నాడు."

—అమెరికాయొక్క నిజోద్దేశాలను గురించి ప్రపంచంలోకెల్లా అత్యధికమైన సైనిక, నౌకాబలాలను తోడుచేసుకొని అమెరికా ఆర్థిక సామ్రాజ్యతత్వాన్ని పెంపొందించుకోటానికి ప్రయత్నిస్తున్నదనీ, ఈ సూచనల వల్ల మరొక పురుషాంతరం లోపలనే మూడవ ప్రపంచ సంగ్రామం అనివార్యమనీ లాస్కీగారు భావిస్తున్నారు. పెద్ద రాజ్యాలవారి సామ్రాజ్యదాహం సమయనంత వరకు, వారి మహోద్దేశాలు ఇంత అనుమానాస్పదంగా వున్నంత వరకు, శాన్‌ఫ్రాన్‌సిస్కో సభలు చేయబడినా ప్రపంచంలో శాంతి అనేది గగనకుసుమమే.

డుడుమా ఆంధ్రులది

శ్రీ కాకుళం సభా తీర్మానం

శ్రీకాకుళం, మార్చి 8: డుడుమా జలపాతము మద్రాసు ప్రభుత్వ పరంకావలెనని నిన్న ఇచట జరిగిన పౌర సభలో తీర్మానించారు. విజ్ఞాన సమితివారి యాజమాన్యాన జరిగిన ఈ సభకు బరాటం పెంకటరమణయ్యశెట్టిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ కొల్లూరు సూర్యం గుప్తగారి మృతికి సానుభూతి తెలుపుతూ తీర్మానించిన తర్వాత శ్రీ చెరుకువాడ నరసింహంగారు డుడుమా జలపాతసంగతి ముచ్చటించారు. భవారు ఇలా తీర్మానించారు.

ఒరిస్సారాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతాలలో నివసించే ఆంధ్రులు తెనుగు భాషా సౌకర్యములేక కష్టపడుతున్నారు గనుక ఆయా ప్రదేశాలను తిరిగి మద్రాస్ రాజధానిలో చేర్చవలసిందిగా భారత ప్రభుత్వం వారిని మద్రాస్ ప్రభుత్వంవారిని కోరుచున్నారు.

జయపురం సంస్థానంలోని డుడుమా జలపాతానికి రెండువైపుల ఉన్న ప్రదేశమంతా మద్రాస్ రాజధాని మాడుగుల స్టేటులోనిదే, కాని ఉత్కళులు ఆందోళనవల్ల జయపురం రాజావారు మద్రాస్ ప్రభుత్వంవారితో చేసుకున్న ఒడంబడికప్రకారము విచారిస్తూ సదరు స్కీము ను ఒరిస్సా ప్రభుత్వపు ప్రపక్తి లేకుండా మద్రాస్ ప్రభుత్వంవారే నిర్వహించవలసినదిగా కోరుతున్నారు.

ఇదేవిధమున నరసన్నపేటలోను, పార్వతీపురంలోను జరిగిన పౌరసభలలో తీర్మానించారు.

(1882 సం॥ లో జరిగిన సర్వేశాస్త్రుల ప్రకారము డుడుమా జలపాతము పేరు "పాలగెడ్డ" అనుట్రాయులలో అనేకులతో వ్యవహరించారు. అది మాడుగోలు జమీందారిదే.

"పాలగెడ్డ" అన్నా డుడుమా అన్నా ఒకటే. ఊరియాలో ఘాట్‌గెడ్డ అనేది డుడుమా అయి వుంటుంది. ఈ జలపాతము దగ్గర డుడుమా అనే గ్రామము ఒకటి వుంది. అందువల్ల డుడుమా జలపాతము అని అన్నారేమో)

విశాఖపట్నం పౌరుల ఆందోళన

విశాఖపట్నం, మార్చి 10: మాడుగుల స్టేటులో పుట్టి చాలవరకు ఆంధ్రదేశములో ప్రవహించుచున్న శిలేరు నదీ మార్గమునదలి "డుడుమా ఎలెక్ట్రిక్ స్కీము" గురించి మదరాసు ప్రభుత్వమునకును, జయపూరు మహారాజావారికిని జరిగిన ఒడంబడిక అనాలోచితముగాను, అక్రమముగాను చేసినందుకుగల ఆందోళనమువలన గడ్డు అగుటవలన అమితమైన దేశానర్థము జరుగునని తలంచుచు జయపూరు మహారాజావారికి, ప్రభుత్వమువారికి జరిగిన ఒడంబడికనే ఆధారముగా గుర్తించి ఎలెక్ట్రిక్ స్కీము అతిత్వరలో ప్రయోజనకరమగుటకు ఈ సభవారు చింతిల్లుచూ ప్రభుత్వమువారిని త్వరలో కార్యక్రమం పూర్తిచేయుటకు పూనుకొనవలెనని కోరుచు తీర్మానించుచున్నారు.

కాంగ్రెసు ప్రచారకులపై నిషేధము

మహాత్ముని విమర్శ

'క్రియావా, మృత్యుర్వా' అను సూక్తి అర్థము

వార్ధా, మార్చి 11: "ప్రజాసేవయే పరమధర్మముగా నెంచు కాంగ్రెసువాదులు తమ సేవ మూలకముగా తమకలుగు నష్ట కష్టములకు లెక్క జేయకుండా, మానవు వహించి సేవచేయవలెను. 'క్రియావామృత్యుర్వా' అను పదమునకు నిజమైన అర్థ మిదియే" అని అశోలా మున్నగు ప్రదేశములలో కాంగ్రెసు ప్రచారకులపై విధింపబడిన నియమ నిషేధములను విమర్శించుచు మహాత్ముడు చెప్పుచున్నాడు.

మహాత్ముని ప్రకటన యిట్లున్నది: "కాంగ్రెసు ప్రచారకుల పథ నొక జానిని యిటీవల ఆశోలా జిల్లా మేజిస్ట్రేటు నిషేధించి యుండెను. కొద్ది మంది నిమాత్రమే ఈ సభకు ప్రత్యేకముగా ఆహ్వానించి యుండిరి. ఇతర విషయములతోబాటు కాంగ్రెస్ కార్యకలాపములను గూర్చియు, ముఖ్యముగా గ్రామములయందలి కార్యకలాపములను గూర్చియు చర్చ జరుగును' అని ఉత్తరువులో నున్నట్లు ప్రకటింపబడెను. సభకు ఆహ్వానింపబడినవారు పలుకుబడి కలవారగుటచే జయప్రదముగా యుద్ధమును నిర్వహించుటకవి అడ్డు తగులునని జిల్లా మేజిస్ట్రేటు అభిప్రాయపడెను. చర్చలు మాత్రమే జరుగు సభ యుద్ధనిర్వహణమున కెట్లు అడ్డు తగులునో ఊహింపశక్యముగాకున్నది. నిర్మాణ కార్యక్రమము, ఈ కార్యక్రమమును నిర్వర్తించువా రెంత పలుకుబడి కలవారైనను సరే, యుద్ధ నిర్వహణమున కెట్లు ప్రతిబంధకముగా నుండెనో గూడ ఊహింపశక్యముకాకున్నది. నిర్మాణకార్యక్రమము జయప్రదముగా నిర్వహించుటవల్ల జపానుయుద్ధము జరుగుట దుర్ఘటము కాగలదు, తప్పక దుర్ఘటమగును అని చెప్పవచ్చును. మేజిస్ట్రేటుపైకి చెప్పనదొకటి, మనసులో భావించునది మరియొకటియై యుండునా? దీనికి ఋజువు అవసరమై యుండవచ్చును కాని నిర్మాణకార్యక్రమము యేవిధమగాను గూడ యుద్ధ నిర్వహణమున కడ్డు తగులుట కుద్దేశింపబడియుండలేదనట కెట్టి ఋజువూ అవసరములేదు. నిర్మాణ కార్యక్రమమువల్ల గ్రామస్థులకు తమ స్వగృహములలోనే పని ఆహారము లభించును. నిరక్షరాస్యులను, అక్షరాస్యులను గాను, [illegible] గాను చేయును. అగర్భ, ప్ర[illegible] వారి పోత్సాహము పైనే [illegible] గాను పడియుండిన యెడల యేవిధముగాను ప్రజలకు సేవచేయకుండ కాంగ్రెసువాదులను ఆటంకపరచి ప్రభుత్వమువారు కోరుచున్నారా? ఇట్లయిన యెడల అసలు వారు కాంగ్రెస్ వాదులు సెందుకు విడుదలచేసిరి? ఏది యెట్లున్నను ప్రజాసేవ తప్ప అన్య కర్తవ్యము నెరుగని కాంగ్రెస్ వారులు తమ సేవమూలమున తమకుసంప్రాప్తమగు నష్టకష్టములకు లెక్కజేయక, మానవుగా సేవచేసెదరుగాక! క్రియావా మృత్యుర్వా అను పదము నకు నిజమైన అర్థమిదియే"

రుమేనియా ఎస్టేట్లు

రైతుల సమవిభాగం

మాస్కో, మార్చి 9: బుఖారెస్టు నుంచి మాస్కోకు వచ్చిన టాస్ ఏజన్సీ వార్తను బట్టి వేయి మంది రుమేనియను రైతులు పెద్ద ఎస్టేట్లను పెక్కింటిని తమలో తాము సమానంగా పంచుకొన్నారనిన్నీ, అందుకు కొత్త రుమేనియా ప్రభుత్వామోదము కొరకై వారు నిరీక్షిస్తున్నారనియు తెలియుచున్నది.

అ. భా. పత్రికా సంపాదకులసభ

స్థాయిసంఘ సమావేశం

బొంబాయి, మార్చి 9: అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభ స్థాయి సంఘ సమావేశం ఈనెల 24-వ తేదీ శనివారం, ఉదయం 10-30 గంటలకు ఢిల్లీలోని 'హిందూస్థాన్ టైమ్స్' పత్రికా కార్యాలయంలో జరుగుతుంది.

ఈ తీర్మానములను ఇండియా గవర్నమెంటు, మదరాస్ గవర్నమెంటు ఉత్కళ గవర్నమెంటులనున్నూ, జయపూరు మహారాజావారికిన్నీ, పత్రికలకున్నూ తెలియజేయుటకు ఈ సభాధ్యక్షునికి అధికారమిచ్చినారు.

శ్రీ చెరుకువాడవారి ఉపన్యాసం

శ్రీ చెరుకువాడ వెంకటనరసింహముగారు మత్స్యకళాశాలను దర్శించి డుడుమా జలపాతప్రాజెక్టు గురించిన విశేషములు, వివరములు తెలిపినారు. శ్రీ ని. జె. గుప్త యం. యల్. ఏ. గారు పై తీర్మానములను ప్రతిపాదింపగా శ్రీ చెరుకువాడ వెంకటరామస్వామి యం. యల్. ఏ. గారు బలపర్చిన పిమ్మట ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి.

స్వామినాథను కేసు అపీలు

ముద్దాయి తరఫున సర్ సప్రూ వాదము

"పోలీసులకు సరిపడక నేరంమోపిరనుట"

మదరాసు, మార్చి 12: న్యాయమూర్తులు పాబుడ్డీన, వాడ్సువర్తుగారల యెదుట నేడుదయం సర్ తేజబహదూరు సప్రూగారు, టి. ఎస్. స్వామినాథను మాజీ ఐ. సి. ఎస్. ఉద్యోగికిపై అపీలులో అతనితరఫున వాదము ప్రారంభించిరి. కోర్టుహాలు వకీళ్లతోను ప్రేక్షకులతోను పూర్తిగ నిండినది.

సర్ శ్రీప్రూగారు ముందుగ కేసు వివరములను తెల్పుచు, 1 వ ముద్దాయి స్వామినాథనుగారు 1923 సం॥ నిబిలుస్వోను ఉద్యోగమున చేరియుండి, చేరం జరిగిన నాడు రూ 1600 జీతం పుచ్చుకొనుచుండెననియు, ఈ తను తన సహస్తాయగు అచ్యుతరామయ్య రూ 58 జీతగానితో కలిసి, కుట్రచేసి, ప్రభుత్వంవారి ద్రవ్యం అపహరించిరన్నిప్రధాన నేరం 409 పీనలు కోడు ప్రకారం మోపబడెననిరి. పిద్దర్తిపై యితర నేరాలు మరో 33 గలవు. కాని మొదటి ప్రధానమైన నేరం సాక్ష్యంవలన రుజువు కాలేదు. ఇది ఋజువు కానపుడు యితర నేరాలు నిలవక కేసేపోవును. మొదటి ముద్దాయిపై యీ ప్రధాన నేరం రుజువు కాలేదని తెలుపుటకు ముందుగ కొన్ని విషయాలు కోర్టువారికి తెలుపవలసియున్నది. సెమన్సు జజ్జి 33 దినాలు 133 సాక్షులను, 500 ఎగ్జిబిటులను విచారించి ముద్దాయికి 1 సం॥ శిక్షయు జరిమానా విధించి యుండిరి. వారి తీర్పు చాల గందరగోళంగా నుంది. అడివివంటి ఆరికార్డులన్ని ఛేదించి నిజం కోర్టువారికి తెలుపుటే న్యాయోద్దేశం.

స్వామినాథనుగారు 1939 జులయి 30 నుండి 1942 ఆగ 17 వరకు రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగా నుండిరి. వారు సెలవుపై కలకత్తా డార్జిలింగులకు పోవుచున్నప్పుడు, తనవద్ద బ్యాంకులో రు. 2000 వున్నట్లు ఒక లేఖవల్ల రుజువైనది. తన యిల్లు గారెజి మున్నగునవి చూచుటకు రు. నూర్యనారాయణరావుగారికి రు. 175 చెక్కు నిచ్చిరి రెండో ముద్దాయి సహస్తా అచ్యుతరామయ్య తన వాబ్మూలంలో ఐ. సి. ఎస్. ఉద్యోగులను పొగడి వారివద్ద తానుపనిచేయుటకు సర్వదా ముచ్చట పడుచుండునని చెను. మదరాసురాష్ట్రంలో ఒకసహస్తా యిట్లా చెప్పడం మెచ్చదగియున్నది. (నవ్వు) కాని యీతడు తిరువాత తిరువాత ఆ ఐ. సి. ఎస్. ఉద్యోగులే తనను కాపాడజాలనందుకు నిందించెను. వారిలోను చెడ్డవారున్నారనెను. స్వామినాథన్నే కాక, భాస్కరరావు, అనంతనారాయణగార్లు మరియిద్దరు ఐ. సి. ఎస్. ఉద్యోగులపైనగూడ నిందారోపణలు చేసెను. స్వామినాథనుగారు పైయిరువురితో సంప్రదించి డబ్బుఖర్చుపెట్టుటకు వెనుదీసిరనెను. ఈ కేసునుగూర్చి స్టీవర్టు అను ఉద్యోగి దర్యాప్తు చేయుచున్న సమయములో అట్లుచేసిరని 2 వ ముద్దాయి ఆరోపణచేసెను. ఈతడు స్పెన్సరు హోటలుకి పోయి త్రాగుడు అలవాటు చేసుకొనెననను, జాయింటు మేజస్ట్రేటు వద్దకు ఐ. సి. ఎస్. గారు ప్రా. సాక్ష్యంలో తెలిపిరి. ఇతర సాక్షులు (ప్రా. సా. 74) అచ్యుతరామయ్య, చింతల చిన్నమ్మాయను నామెను ఉంచుకొనెననిగూడ తెలిపిరి. కనుక 2 వ ముద్దాయి తన రాబడికి మించిన ఖర్చులు చేయుచు, అవినీతి ప్రవర్తనకు అలవాటుపడెనని రుజువయింది. యిక ఆతని ఆస్తి గూర్చి:—అప్పులకుగాను 24-11-42 తేదీన రు. 2000 పాలం అమ్మినట్లు రుజువయింది. స్వామినాథనుగారు జాయింటు మేజస్ట్రేటుగా నున్నపుడు, యీతని ప్రవర్తన గూర్చి రహస్యపు రికార్డులలో వ్రాసి, ప్రమోషనుకి అనర్హుడని కూడ 15-1-40 తేదీన వ్రాసియుండెను. తన కిర్వాలి వచ్చే అఫీసరును విచారించి అచ్యుతరామయ్యను శిక్షింపవలెనని, మేజస్ట్రేటు పొరుగువారు వ్రాసియుండిరి. ఈతడు రికార్డులు దాచి వేసినట్లు 204 సెక్షనుప్రకారం అతనిపై కేసుగలదు. ఆ రికార్డులే డిస్ట్రిక్టులెక్టరు మొహిదుల్లాగారి బల్లపైకి స్వోసు ప్లాంపులతో రాజమండ్రిలోనే పోస్టుచేయబడి అందినవి. అవి 2 వ ముద్దాయియే పంపియుండును. ఆ కవరుకేసులో ఎగ్జిబిటుగా ఏలనో దాఖలు చేయబడలేదు. 15 మార్చి 43 న యీ కవరందింది. ఈ విషయం సబ్ డివిజనలు మేజస్ట్రేటు కోదండరామపిళ్లెగారు, మొహిదుల్లాగారి సాక్ష్యములందు తెలుపబడెను.

కుట్ర జరిగెనా?

డబుజక్షిగారి తీర్పుప్రకారం 2 సం॥ల 3 నెలల 17 దినములు ముద్దాయిలిద్దరు కుట్రచేసి, కేసుల అక్షరాలు 2535-4-0 తినేశారని నేరంగలదు. స్వామినాథనుగారి చేతికి వచ్చిన జామీనా వసూళ్లు డబ్బు 1940 జనవరి నుండి డిసెంబరులోగా రూ 6306-7-11 ట్రెజరీలో కట్టబడినది. 1941 జులయినుండి 1942 నవంబరువరకు ట్రెజరీలో ఏమీ కట్టలేదు. అదే వీరు తినేశారంటారు. ఒక కేసుకి సంబంధించిన జంగారమును, నాట్లు 400 కరన్సీ నోట్లున్నూ 31-1-44 తేదీలో వసూలయినవి, 7 వ ముద్దాయి 7-12-41 తేదీన వసూలు చేసిన రూ 800 సరకులలో జమ చేయలేదని నేరం. స్వామినాథనుగారి తరువాత 6 రోజులు గజపతిరావుగారును, తరువాత పుడుగారును జాయింటు మేజస్ట్రేటులుగా పనిచేసిరి. వారు 2 వ ముద్దాయియే ఫైనుల రిజిస్టరులో లెక్కలు రాస్తూ ట్రెజరీలో కట్టుతూ వుంటాడని చెప్పిరి. ప్రతి కేసుల లోని ఆస్తులగూర్చి స్వామినాథను తరువాత వచ్చిన మేజస్ట్రేటులు లను 2 వ ముద్దాయి ఏరూ తెలుపక బురుడుచేసేవాడని వారి సాక్ష్యంలో తెలుపబడెను. రూ 400 లకు తప్పకు చిలానుగూడ యిచ్చెను. వీరభద్రయ్యగారి సాక్ష్యంలో యీ విషయం బయటపడెను. కోదండరామపిళ్లెగారి హయాంలో 2 వ ముద్దాయిపై ముత్తు 24 వాక్టిలుపెట్టి కేసుచేయబడెను.

పోలీసుకి కక్ష.

స్వామినాథయ్యగారు సబ్ కలెక్టరుగానున్నపుడు పోలీసు పక్షిలు ఇన్‌స్పెక్టరు శోమేశ్వరరావుగారును, సబ్ ఇన్‌స్పెక్టరు పుల్లయ్యగారును 1941 డిశెంబరులో మూసేపల్లి సూర్యనారాయణ అను బ్రాహ్మణుని అరెస్టు చేసి, లాకపులో నుంచి, అతను త్రాగి యున్నట్లు వైద్యునిచే దొంగ సర్టిఫికేటు తెప్పించి, అతనిపై కేసు చేయగా, అతను ఫిర్యాదు చేయగా స్వామినాథయ్యగారు తొన్ని టెలిగ్రాములు వస్తే స్వయముగా పోయి విచారించి అతని విడిపించి, పోలీసువారి వద్దకుపిలిచుచు, అధికారులను వ్రాసిరి. పైగా తన కోరుతో కేసులకు సాక్షులను పిలిగా తేక, పోలీసువారు ఆలస్యము చేయుచున్నారని సూచన ఫిర్యాదులు చదివియుండెను. అందుచే పోలీసు ఉద్యోగులకు స్వామినాథనుగారిపై కక్షయుండి, వారిపై కొన్ని నేరాలు తప్పనూహ్య. అధికారులకు పంపియుండిరి. వాటిని విచారించి అబద్ధమని స్టీవర్టుగారు నివేదించియుండిరి. ఆ విధంగా స్వామినాథనుగారిపై కక్షసాధింపవలసిన పోలీసు ఉద్యోగులు 2 వ ముద్దాయితోబాటు స్వామినాథనుగారిని యీ కేసులో యిరికించిరని సప్రూగారు నేడు వాదించిరి. తమ వాదమంతయు రుజువుచేయుటకు ప్రాసిక్యూషను సాక్షుల వాఙ్మూలములందే ప్రప్రూగారు లక్షచుచు ఉదహరించుచున్నారు. కేసు యింకను జరుగుచున్నది.

ఉత్తర విశాఖ నిధి

పర్నాకుతాలూకా పిడుగురాళ్ల గ్రామము యువజన కాంగ్రెసువారు ఉత్తర విశాఖజిల్లా కరువుపనులకు రూ 25 లు వసూలుచేసి ఉత్తర విశాఖ కిసాన్ కాంగ్రెసు తరుపువారిని కిమిటీ కార్యదర్శి శ్రీ కె. హరికృష్ణ చౌదరిగారికి పంపిరి.

వైద్యనిధి

రాజమండ్రి, మార్చి 8: ఉత్తర విశాఖజిల్లా వైద్య సహాయానికిగాను ఈ ఊరిలో 472 రూపాయలపైచిల్కు వసూలైనది. శ్రీ న్యాయపతి కోటేశ్వరరావు, డి. వరదారావు గారలు చెరియాశైరూపాయలిచ్చారు. శ్రీ ఆరవ ఆదినారాయణమూర్తి తలనత్తి సీతారాం శ్రేష్ఠిగార్లు చెరిపాతికరూపాయలు ఇచ్చారు. ఉండవల్లి శంకర కోటేశ్వరరావుగారు మరి యొకరు చెరి 20 ఇచ్చారు. ఇంకా ఎందరో ఇస్తామన్నారు. ఎల్యామినం వర్తక సంఘంవారు నూట డబ్బాలు ఇస్తామన్నారు.

నాట్యమండలివారి విరాళం

విశాఖపట్నం, మార్చి 5: నిన్న సాయంత్రం ఉత్తరవిశాఖ కరువుపథకోసమని నవజీవన్ నాట్యమండలివారు సినిమారాణి నాటకం ఆడారు. భరతనాట్య ప్రదర్శనం కూడా జరిపారు.

జిల్లాకలెక్టరు అధ్యక్షుడుగా ఉన్నారు. కరువుపాం రాజారావు ప్రారంభం చేశారు.

నాట్యమండలి తరపున రూ 500 లు రాజారావు రూ 116లు విరాళ మిచ్చారు. నటకుల ఔదార్యం మెచ్చుకున్నారు.

హిందీ నాటకాలు

భీమవరం హిందూస్తానీ ప్రేమీ మండలి ఈ 6 వ తేదీ సమావేశంలో — నరసాపురం పాలకొల్లు, ఏలూరు వగైరా గ్రామాల్లో హిందీ నాటక ప్రదర్శనాలు చేసి వచ్చిన నికరాదాయాన్ని విశాఖజిల్లా కరువునిధి కివ్వటానికి తీర్మానించారు.

వైద్యసంఘ నిర్ణయం

ఏలూరు, మార్చి 7: ఇండియను మెడికలు అసోసియేషను ప. గోదావరిజిల్లా శాఖ సమావేశం డాక్టరు కల్లూరి వేంకటరత్నంగారి అధ్యక్షతను జరిగింది. ఈ సంఘం తరపున విశాఖజిల్లా క్షామనిధికి విరాళం పంపుచేయటానికి నిర్ణయించబడింది.

ఉ. విశాఖలో వైద్యసేవ

నౌపడా, మార్చి 8: డాక్టరు పి అచ్యుతరాయిగారు వజ్రపుకొత్తూరులో నిన్న చికిత్సాలయం ప్రారంభించారు. సోంపేట ఇచ్ఛాపురం తాలూకాలలో మరిమూడు చికిత్సాలయాలు పెట్టనున్నారు. నరసన్నపేటలో సర్వెండియా వారి ఆనాథ బాల మందిరం శ్రీ విశ్వనాథదాసుగారు ప్రారంభిస్తారు.

శ్రీ రాజులు రెడ్డిగారికి సత్కారం

పిరపత్రాలుమూవి జాలయ్యగారి క్రోధం

గుంటూరు, మార్చి 8: శ్రీ పి. వి. రాజులు రెడ్డిగారికి వి. వేంకటాచలపతి రెడ్డి (తిరువళ్లూరులై పురపాలక సంఘాధ్యక్షుడు) గారికి శ్రీ రేకపల్లి భాస్కరరావు మున్నగు వైశ్యోపన్యాసకులు నిన్న జేసినిచిందు చిత్రాలు. గుంటూరు పురపాలక సంఘాధ్యక్షులు, తెల్లాకుల జాలయ్యగారు, దేశరాజు హనుమంతరావుగారు తదితరులు సభకు హాజరైనారు.

తేనీటిరిందు జరుగుచుండగా శ్రీ. జాలయ్యగారు రాయలసీమ వైశ్యవిద్యార్థులకు చేసిన అవమానము' అనే కరపత్రం కొందరు విద్యార్థులు పంచారు.

ఇది మూవి జాలయ్యగారు కోపించి కూర్చున్నవారు లేచి కరపత్రాలు పంచిన వారిని, అందుకు కారకులైనవారిని నిరసిస్తూ మాట్లాడారు. భాస్కరరావుగారు హనుమంతరావుగారు జాలయ్యగారిని శాంతపరిచారు.

సన్మానము చేసిన వారికి శ్రీ రాజు సెట్టిగారు ధన్యవాదాలు చెప్పారు.

శ్రీ భాస్కరరావుగారి వందనాలతో విందు పూర్తయింది.

అగ్నిప్రమాదం

లక్షరూపాయల నష్టం

నాగులవరం, మార్చి 10: 7 తేదీ మిట్టమధ్యాహ్నం అనుకరాజుపల్లెలో సుమారు 85 ఇళ్లు దగ్ధమైనవి. 30 ఇళ్లు మాత్రం శేషించినవి. నిలవచేసిన చొప్ప, ధాన్యం, పత్తి, ఉలవలు వగైరా పూర్తిగా తగులబడినవి. సుమారు లక్షరూపాయల నష్టం ఉంటుంది. ఇళ్లుపోయినవారు తిండి, నీడ లేకున్నారు చెట్లకింద కాపరం చేస్తున్నారు. డెప్యుటీ, తహసీల్దారువచ్చి బియ్యం పప్పు ఇచ్చి సాయపడుతున్నారు. ఈ వూరు మాచర్ల జనగొండరోడ్డు మీద ఉన్నది.

సూరత్‌లో ప్లేగు

ఆర్గురుస్త్రీల మరణం

సూరత్, మార్చి 10: ఇక్కడ బాణాసంచా కర్మాగారంలో ప్లేగుదుష్టభాంచి ఆరుగురు స్త్రీ కార్మికులు మరణించారు. ఒక మొగవాడు గాయపడ్డాడు.

యు. ప్రె

లక్ష్మీకాంతం హత్య కేసు

మద్రాసు, మార్చి 12: ప్రధాన రాజధాని మేజస్ట్రేటు కోర్టులో నేడీ కేసు సందర్భంలో ప్రాసిక్యూషన్ సాక్షిగా కేసును దర్యాప్తు చేసిన సబ్ ఇన్‌స్పెక్టర్ కేశవ మీనన్ గారు సాక్షిగా విచారింపబడిరి.

మిండానో దీవిలో అమెరికన్ల దిగుబాటు

లండన్, మార్చి 11: అమెరికన్లు మిండానో దీవిలో దిగినట్లు జపాన్ వారు ప్రకటించినవార్త ధృవపడింది. ఈ దీవి ఫిలిప్పీన్ దీవులకు దక్షిణాన ఉన్నది. అమెరికన్లు ఈ దీవి నైఋతిభాగంలో దిగారు.

వార్తా

కడుపునొప్పి

నీవటుల

చిక్కువడితివా?

కడుపునొప్పి బాధనుండి విముక్తునవు గమ్ము, ఎడతెగని అజీర్ణమును సహించి కడుపులో పుండు ఏర్పడువరకు ఆలసింపవలదు. ఇందుకై

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్

నీకు ముఖ్యావసరము

ఈ అపోషధమైన ఔషధము కడుపు సంబంధమైన జబ్బులను కుదుర్చుటలో అద్భుతమైనది. అధిక ఆమ్లమును తగ్గించును. లోపల పుండుచే మంటబెట్టెడు ఉపరిభాగములను సంరక్షించుటకై, మీద ఒకపొరను ఏర్పాటు చేయును. బాధ నుపశమింపచేసి, నిద్రమాను పారద్రోలి, జబ్బు నివారణచేయును. తరుచరి సుఖాసక్తము కెప్పనలవికాదు. నీవు తీసుకొను ప్రతి ఆహారము సంతోషకరముగ నుండుటయే గాక, నీకు మేలొనర్చును. తక్షణమే మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్‌ను సంపాదించుము.

హెచ్చరిక!

చౌకరకపు మందులను కొనకుము. ప్రతి ప్యాకెట్టు మీద నుండు గ్రేడ్ మార్కు యున్నూ, అలెక్స్ సి. మెక్లీన్ యొక్క సంతకమును గమనించుడు.



ప్రతిదినము ధాన్యం ఐ 16లు 8గం॥లలో ఇద్దరు మనుష్యులు ముడి బియ్యం గా తయారు చేయుదురు. కావలసినవారు రు 100 లు అడ్వాన్సు పంపిన 15 రోజుల్లో తయారుచేసి యివ్వబడును.

దాళ్ళరీదు చేరి రు. 250 రాళ్లలేకుండా రు. 200.

శ్రీ కృష్ణాశ్రమము,
హరిజన ఇండస్ట్రియల్ స్కూలు, గుంటూరు.

మద్రాసు రేసులు

1944-45

సమ్మర్ మీటింగు

15-3-1945 గురువారము

"క్లబ్" కప్

17-3-45 శనివారము

విల్లింగ్టన్ ప్లేట్

తుమ్మల చేలం

కృష్ణాజిల్లా దివితాలూకా చల్లపల్లి ఎస్టేటు నడకదురుగ్రామంలో చల్లపల్లి జమీందారుగారికి గల సీతపెడ, లేత లంకలలో బండ్లపనిముట్లకు సరికివచ్చు తుమ్మలను దివితాలూకా రైతులకు లంకవద్ద 17-3-45, 18-3-45, 19-3-45 తేదీలను బహిరంగముగ చేలములో విక్రయించబడును. పాలలో పొల్గొనదలచినవారు రు. 300/- రూపాయతో హాజరుకావలెను.

దివాన్, చల్లపల్లి ఎస్టేటు.

క్షౌరకార్మిక డైమండ్ జుబ్లీ

చెన్నిన్ పజ్రములు

ఉన్నతమైన తయారింపు.

యూనివెంటర్స్:
చెన్ని రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి.

ఆయుర్వేద ఔషధములు

శాస్త్రోక్తమైనవి దొరకు సంస్థ.

చరకాశ్రమము

92, పట్నంబజారు : : గుంటూరు.

బ్రాంచీలు (1) కొత్తబజారు, వరంగల్
(2) దేవతవారిపేట, రాజమండ్రి
(3) పోస్టాఫీసు ఎదుట, నరసాపురం
(4) 2922, నాలాబజారు, సికింద్రాబాదు

నేషనల్ చోకోలేట్ లక్కం పౌడర్

ది న్యాషనల్ ట్రేడింగ్ కంపని, బొంబాయి, 3.

ఆంధ్ర & దక్షిణదేశాలకు యేజంట్లు:
కే. వి. నారాయణరావు బ్రదర్సు, బెజవాడ.

ఇండియాలో తయారగు శిరాలన్నిటిలోకి పురాతనమైనది. శ్రేష్ఠమైనది. మంచి ప్రెస్‌కాపీ యింగ్కులు తయారుచేయువారు. సాలుగు రాపీలకు గ్యారంటీ యివ్వబడును. వ్రాతకు, ఫౌంటెన్ కలాలకు, ప్రెస్ కాపీ యింగుకు, రబ్బరుస్టాంపులకు అన్నిరంగులలో దొరకును.

సోల్ యేజంట్లు: ది న్యూ స్టార్ అండ్ కంపెని, 73, నారాయణ మొదలి వీధి, మదరాసు.

ఫ్యాక్టరి - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు



రిజిస్టర్డు

నెం. 61228 నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పాను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

సర్ తేజబహదూరు సప్రూ గారు

మదరాసు, మార్చి 12: సర్ తేజ బహదూరు సప్రూగారు, ఐ. సి. యస్. ఉద్యోగిగ నుండిన స్వామిదొరయ్యగారు కేసులో అతని తరఫున హైకోర్టునందు వేసు వాదింపుటకై శనివారం సాయంకాలం మదరాసు వచ్చిరి. సి. ఆర్. పట్టాభిరామనుగారికి అతిథిగ నున్నారు. పత్రికా విశేషకులు ప్రశ్నింపగా, తమ రాజకీయపార్టీల రాజీ ప్రయత్నాలగూర్చి యిపుడేమి చర్చచేయ నిరాకరించిరి. తమ ఉపసంఘంవారు రాజీమార్గం నిర్ణయించి ప్రకటింతురు. దేశంలో వివిధ పార్టీలు అంగీకరించవచ్చు, మానవచ్చు. తమ విధి తాము నెరవేర్చిన వారగుదుమనిరి. వీరు 16 వ తేదీన కలకత్తాకు బోయెదరు.

మదరాసులో తుంధార్తులు

మదరాసులో వీధులందు కొందరు తిండి లేక పడిపోతున్నట్లు, ఆస్పత్రులలో చికిత్సనొందినట్లు వార్తలు వచ్చినవి. అట్టి తుంధార్తులు 50 మందికి ప్రతిదినం ప్రభుత్వం గారి ఖర్చులో మనేగారు వెంకటగిరి రాజా సత్రమునందు భోజనం పెట్టుటకు ప్రభుత్వంవారు యేర్పాటు చేసిరి. అట్టి తుంధార్తులగుపడినచో చేరువ పోలీసు స్టేషనుకి తెలుపవలసినదిగా ప్రభుత్వంవారు ప్రకటించిరి.

రాజకీయఖైదీలకు సహాయం

అలిపురం జెయిలులో నున్న ఖైదీల కుటుంబాల సహాయనిధికి ఫ్రీప్రెసు భారత కేంద్ర కార్యాలయంవారు రూ. 2500, హెచ్. డి. రాజు, కె. భావ్యంగార్లు రెసి రూ. 1200, ఎస్. వి. స్వామిగారు 500, ఎన్. రామకృష్ణంగారు 250, ఎం. భక్తవత్సలంగారు 240, మేనూరు 240, ఇచ్చిరి. మొత్తం రూ. 6,180 వసూలయింది. అంతకుముందు 708-13-8 వసూలయింది.

పచ్చయప్ప కాలేజీ

మదరాసు పచ్చయప్ప కాలేజీ ప్రాంత విద్యార్థులసభ 11 తేదీ సాయంకాలం ట్రస్టు బోర్డు అధ్యక్షులగు మేయరు రాధాకృష్ణ పిళ్లగారి అధ్యక్షతనుజరిగెను. నిందుజరిగిన సమ్మెట, కె. జి. బాబురావు, ఎల్. శంకర నారాయణచెట్టి కె. వెంకటస్వామినాయుడు- పి. ఆర్. రాజగోపాలాచారి ఎ. ఎం. బాలసుందరం మదల్యార్లు ఉపన్యసించిరి ఆఖరువారిద్దరు కాలేజి పరిపాలన బాధ్యత కొంత ప్రాంతవిద్యార్థులకు పంచవలెనని సూచించిరి.

డా॥ బి. వి. నారాయణస్వామి నాయుడుగారు ప్రిన్సిపాలుఉపన్యసించుచు కాలేజిలో ఇపుడు 1600 విద్యార్థులు గలరనియు, ఇండియాలో విశ్వవిద్యాలయము లన్నింటి యందు 100,000 మాత్రం విద్యార్థులు గలరనియు, యింత విశాలమయిన దేశంలో యిదో పెద్దసంస్థగ నెంచ వీలులేదనిరి.

మేయరువ్యవసించుచు పచ్చప్పకాలేజీ జాతీయసంస్థగ ఎంచబడుచున్నది గాని, క్రైస్తవులను ముస్లిములను చేర్చుటంలేగాని, యిది జాతీయ సంస్థగ నెంచ వీలు లేదని చెప్పిరి. కాలేజి పరిపాలక వర్గమందు నలుగురు ప్రాంతవిద్యార్థులు గలరనియు, కాలేజీలో ఉపాధ్యాయులజీతాలు ప్రభుత్వ కాలేజీలలో ఉన్నంత యెక్కువగ లేకున్నను యికర కాలేజీల కన్న బాగానే ఉన్నాయనియు చెప్పిరి. ప్రభుత్వంవారు ప్రైమరీ విద్యనైన నిర్బంధంగా ఉచితంగా నేర్పాలని సూచించిరి. డబ్ల్యు. ఎస్. కృష్ణస్వామినాయుడుగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

* * *

సెంట్రలు రిఫ్యూజీ ఆఫీసరు సి. డి. విలియమ్సుగారు, తూర్పు పడమర గోదావరిజిల్లాలందు మార్చి 20 నుండి 30 వరకు సంచారం చేయుదురు.

* * *

మదరాసు బాలురకాన్సిలు లా పరీక్షలు పి. ఎస్. హైస్కూలు మందిరమున మైలాపూరులో ఏప్రిలు 7 వ తేదీన జరుగును. ఏప్రిలు 2 తేదీనుండి హాలు టికెట్టు లమ్మబడును.

తిరుపతి దేవస్థానం

కొత్త కమిషనరు

తిరుపతి, మార్చి 10:

తిరుపతి దేవస్థానం కమిషనరు ఉద్యోగం మేనెలలో ఖాళీఅవుతుంది. దేవస్థానం కమిటీసభ్యుడు చిత్తూరుజిల్లా సేవనల్ వార్ ఫ్రంటు ఆర్గనైజర్ శ్రీయుం. రామకృష్ణ రెడ్డిగారిని ఇప్పటి కమిషనరు శ్రీ బి. వి. శ్రీ హరిరావు వారుమగారిస్థానే నియమిస్తారని తెలుస్తున్నది.

తిరుపతి కాలేజి ప్రిన్సిపాలు

మద్రాసు, మార్చి 12:

తిరుపతి దేవస్థానం కాలేజి ప్రిన్సిపాలుగా డా॥ ఎ. కృష్ణస్వామి పి. హెచ్. డి. గారిని నియమించెదరని తిరుపతివార్త మొన్న ప్రకటించబడినది. ఈవిషయమై యినట విచారింపగ వారు ఆపదవిని స్వీకరించలేదని తెలియుచున్నది.

పశుపోషణ

ప్రభుత్వ సహాయం

ఏలూరు, మార్చి 10: 10 ఆవులకన్న దియ్యక పోషించే ప్రతి ఆసామికి ఆవు 1 కి సెలకు నాలుగు రూపాయలు చొప్పున ఈ జిల్లాలో ప్రభుత్వంవారు ఇవ్వనున్నారు. అయితే ఒకే మనిషికి ఇలా రూ. 200 కి మించి యివ్వరు. ఆవుల పోషణకోసం ప్రభుత్వంవారు ఈ కొత్తపద్ధతి పెట్టారు.

ఈ జిల్లాలో గొర్రెల వంగడము మంచి ఉన్నిని లభించేదానిగ తయారు చేయవలెనని ప్రభుత్వంవారు బళ్లారినుంచి మంచిజాతి గొర్రె పోతులను తెప్పిస్తున్నారు. ఇదే విధంగా ఇక్కడి పశు ఆస్పత్రికి మగసుర మొకటి తెప్పించారు. పూళ్లగ్రామంలో కిళ్ళిట్టి అబ్బాయినాయుడుగారు పోషించే పరతున వారికి మంచిజాతి ఆబోతును యిచ్చారు.

పాడిఆవుల ధరలు

తిరువొత్తియ్యూర్ పాడిఆవుల సంతలో మార్చి 8 పర్యంతవారంలో 101 ఆవులు 206 కేదెలు అమ్ముడు పోయినవి. ఆవుల ధరలు రూ. 160 మొదలు 400 వరకూ ఉన్నవి. రూ 140 మొదలు 325 వరకు కేదెలు ధరపలికినవి.

ఒంగోలు సంత

జిల్లా బోర్డు ఆటంకం

ఒంగోలు, మార్చి 6: ఎప్పటిలాగా ఈ సంవత్సరంకూడా సంతమైదానంలో సంతపెట్టే సన్నాహాలు ప్రారంభించే సరికి జిల్లాబోర్డువారు ఆటంకపరచటమే కాక నిరుటినుండి ఉన్న గేటుగోడలు నీటితొట్లు మొదలైనవి పడగొట్టించినారు. ఈ సంవత్సరం ఎలాగూ ఆటంక పెట్టవద్దని సంత సంఘంవారు జిల్లాబోర్డు అధ్యక్షుని అడిగినారు కాని వారు నిరాకరించినారు. కోమంబత్తూరు, తంజావూరు నెల్లూరు వగైరా జిల్లాబోర్డులవారు అన్ని విధాల తోడ్పడుతున్నారుగాని పశుసంతకి ప్రసిద్ధిగాంచిన ఒంగోలు చేరియున్న గుంటూరు జిల్లాబోర్డువారు ఉత్సాహంగా ఎక్కువ సాయపడవలసినదిపోయి ఇట్లు ప్రజలను నిరుత్సాహ పరచుచున్నారు.

1912 సంవత్సరంలో జిల్లాబోర్డువారి సూచన ప్రకారం ఒంగోలు పశువులసంత కోసమని ఈ ఊరిలోని A C 12-43 స్థలమును ప్రభుత్వంవారు జిల్లాబోర్డు పరం చేశారు. అదిమొదలు అదే ప్రదేశంలో సంతలు జరుగుతూవచ్చినవి. ఆ స్థలమును ఇళ్లస్థలములక్రింద అమ్ముడానికి ప్రభుత్వంవారు 1943 లో ఒప్పుకున్నారు. సంతం సంఘంవారు అభ్యంతరంగా మరొకస్థలం సంతకొరకు ఏర్పాటు చేయవలసిందిగా జిల్లాబోర్డువారు స్థలవిక్రయం ఆపవలసినదని ఉత్తర్వు చేశారు. కాని జిల్లాబోర్డువారు, 1944 సంతలు అటంకపరచ వలెనని ప్రయత్నించగా సంత సంఘంవారు కోర్టులో దావావేశారు. ఈ వ్యవహారం రాజీచేయమని ప్రభుత్వంవారు కలెక్టరుకు వ్రాశారు. ఒంగోలు మ్యునిసిపాలిటీవారు హైస్కూలు, పార్కు పెట్టుకొనే నిమిత్తం సదరుస్థలంలో ఎనిమిది ఎకరాలు పురపాలకసంఘానికి ఇచ్చేట్టున్ను పోగా మిగిలినది జిల్లాబోర్డువారు అమ్ముకునేట్టున్ను, జిల్లాబోర్డువారు సంతసంఘమువారికి అనుకూలమైన చోటు చేకూర్చవలసినదిగను, సంత సంఘంవారు వ్యాజ్యం రద్దు చేసికొనేట్టున్ను అప్పట్లో పరిష్కారమైనది. దావా ఉపసంహారమైనది కాని జిల్లాబోర్డువారు వారి బాధ్యత నెరవేర్చనట్లు తెలుస్తున్నది.

సంతలు ఏప్రిలు 25 లగాయతు 29 వరకు జరుగునని ప్రకటిస్తున్నారు. సన్నాహాలు జరుగుతున్నవి. మామూలు ప్రదేశం మార్చి ఈకొద్దికాలంలో మరొక చోట సంత జరపటం కష్టం. ఇంతవరకు జిల్లాబోర్డువారు మరో చోటు సమకూర్చినట్లు తెలియదు. ఏవి ఎలా ఉన్నా ప్రభుత్వంవారు జిల్లాబోర్డువారు ఇప్పటి స్థితిని విచారించి ఈ సాలుకు ఎప్పటి చోటనే సంత జరిగేలాగు చూచి వచ్చే సాలుకు వ్యవధానంగానే తగిన ఏర్పాటు చేయటం మంచిది.

రాంపురం ఆనకట్ట

ఆదవాని, మార్చి 9: బళ్ళారిజిల్లా రైతుసంఘ కార్యవర్గం గుంతకల్లులో 7 తేదీన డి. హనుమంతరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై ఇలా తీర్మానించడమైంది. రాయలసీమ పత్తి పంటకార్ల సభా తీర్మానాలు ఆమోదించారు. రాంపురం ధాన్య సేకరణ విధానం జిల్లా కలెక్టరు విచారించవలెను. రాంపురం బెల్లపుగానుగలకు పన్ను వసూలుచేస్తున్న సంగతి జిల్లాబోర్డు అధ్యక్షుడు విచారించవలెను.

రాంపురం ఆనకట్టను త్వరలో మరమ్మతు చేయిస్తానని జిల్లాకలెక్టరు 1944 నవంబరు 17 న రాయబారం నెరపిన వారితో చెప్పారు. వేసవి వచ్చినా పని ప్రారంభించలేదు కనుక జటనే అధిక ఆహారోత్పత్తి తలచుకొని జిల్లా కలెక్టరు పని సాగించ గోరినారు.

ఆదవాని మ్యునిసిపాలిటీవారు పాలైపోన్న గసుం వసూలుచేయుట మానవలెను.

సమావేశములు

14 తేదీ కైకలూరు తాలూకా ఒకటిలో రైతు మహాసభ. చినగుడిపాటిలో ముక్కామల నాగభూషణం గారి అధ్యక్షతన జరుగును.

14 తేదీ-ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఎసెంబ్లీ మహిళా ఉపసంఘం మంగళగిరి నుక్కమ్మగారి అధ్యక్షతన తెనాలిలో జరుగును. స్త్రీ ఉద్యమ సంబంధమైన సూచనలు చర్చలు జరగును. సంఘసమావేశకర్తృత్వ ఈడుపుగంటి వేంకట రత్నమాంబగారికి (C/o కా. కొం. ఎసెంబ్లీ కార్యాలయం, తెనాలి) పంపగోరుచున్నారు.

15 తేదీ-ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ నూతన సాధారణ సమావేశం తెనాలిలో జరుగును.

16 తేదీ కోటిపల్లి దద్దర గంగవరం అధ్యక్షుడు ఈలివాడపల్లి. రామచంద్రపురం తాలూకా ఫీల్డ్ లేబరర్స్ కో ఆపరేటివ్ సొసైటీల రెండో మహాసభ.

16 తేదీ పలాసా ఉత్తరవిశాఖజిల్లా కాంగ్రెస్ ఎసెంబ్లీ సమావేశం.

17 తేదీ-బాపట్ల-చేగం అన్నాసిగారి అధ్యక్షతన దేవదాస్ హిందీ నాటక ప్రదర్శనం.

రాజమండ్రి ఆంధ్రరాష్ట్ర మ్యునిసిపల్ ఎండ్ లోకల్‌బోర్డ్సు వర్కర్స్ ఎండ్ ఎంప్లాయీస్ యూనియన్.

పశ్చిమ గోదావరిజిల్లా పత్రికా రచయితల కార్యవర్గం నిడదవోలులో 18 తేదీన జరుగును.

ఆచంట రైతుకాంగ్రెసు మహాసభ. 17 వ తేదీ-పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ యువ కాంగ్రెసు మహాసభ - ఆచంటలో కొల్లిరామకుమార వర్మగారి అధ్యక్షతన జరుగును.

18 వ తేదీ - ఆచంట (నరసాపురం తాలూకా) డాక్టరు పాలకోడేటి సుబ్బమూర్తిగారి అధ్యక్షతన ప. గోదావరిజిల్లా కాంగ్రెసు అసెంబ్లీ అధ్యక్షుడు పోదూరి పేర్రాజుగారి పట్టిపూర్తి.

ఆచంటలో (నరసాపురం తాలూకా) శ్రీ రామస్వామిచౌదరిగారి అధ్యక్షతన రైతు మహాసభ.

24 తేదీ కొత్తపేట (తాలూకా) మార్చ్ గోదావరిజిల్లా 5 వ రైతుమహాసభ. అధ్యక్షుడు, వండూరి ప్రసాదరావుగారు.

26 వ తేదీ తాడేపల్లిగూడెం తాలూకా పెంటపాడు ప. గోదావరిజిల్లా షెడ్యూల్డ్ జాతుల మహాసభ. అధ్యక్షుడు: ఈలివాడపల్లి గారు.

వ్యవసాయ వస్తుప్రదర్శనం

తెనాలిదగ్గర కనెపరంలో 28,29 తేదీలలో 8 వ ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభ జరుగునపుడు వ్యవసాయ వస్తువులన్నీ పగ్గాలు, చెరణాకోళ్ళు సహా ప్రదర్శిస్తారు. మంచి పనితనమున్నవాటికి బహుమానాలు ఇస్తారు. పశు, ఫల ఇరోగ్య ప్రదర్శనాలు, కోళ్ళ ప్రదర్శనం కూడా జరుగుతుంది.

వార్తావళి

ప్రఖ్యాతులయిన సినీమా ట్రాన్స్‌లేటరు కే. కోటిలింగంగారికి భీమవరం విజ్ఞాన సమితివారు, రాజాజూపూడి కేశవరావు జమీందారు, మ. కృష్ణమూర్తిగార్ల రజతపత్రిక, పెండికప్పలతో సత్కరించారు.

తెనాలి తాలూకా గోవాడలో రాజ రాజనరేంద్ర గ్రంథాలయంవారు శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యగారికి స్వాగత పత్రం సమర్పించారు.

గోవాడలో జర్గిన ఆలపాటి దేవయ్యగారి స్మారకసభలో శ్రీ కొండా వెంకటప్పయ్యగారికే వీలుకు ఇద్దరుబట్టలు పంచిపెట్టబడినవి.

దుగ్గిరాల ఫిర్కా ఆయుర్వేదమండలి సభ్యుల సమావేశం ఈ 8 న డా॥ కాంతారావుగారి అధ్యక్షతన జర్గింది. ఫిర్కా అంతటా మండలి కార్యక్రమాన్ని వ్యాపింపజేయటానికి తీర్మానించబడింది. ఫిర్కా మండలికి డా॥ యం. వీరభద్రయ్యగారు అధ్యక్షులుగాను, డా॥ కొండపనేని చలమయ్యగారు కార్యదర్శిగాను యెన్నికలు అయినవి.

తెనాలి రత్న టాకీసులో శ్రీ వి. జగన్మోహనరావుగారి అధ్యక్షతను తెనాలి పేపరు, స్టేషనరీ ఫాన్సీ సుడ్సు వర్తకుల ప్రథమ వార్షికోత్సవం జరిగింది.

శ్రీ పి. సుబ్రహ్మణ్యం చెట్టిగారు అధ్యక్షులుగా, ఆర్. యం. రత్నంగారు కార్యదర్శిగా తిరుపతిలో జవుళివ్యాపారస్థుల సంఘం ఏర్పడింది.

జాతీయప్రభుత్వం అవసరం

"మనకు జాతీయ ప్రభుత్వం ఉంటేనే మనదేశ పరిశ్రమలు యుద్ధానంతరం విదేశ పరిశ్రమలతో పోటీచేయుగలవు" అని శ్రీ పి. కుమారస్వామి రాజాగారు సమావేశాలలోని కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారం ఈ 6 న సందర్శించినప్పుడు చెప్పారు.

బెజవాడ మ్యునిసిపల్ కౌన్సిల్

బెజవాడ, మార్చి 8: ఈ పురపాలక సంఘము నిన్న ప్రత్యేక అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వంవారు బట్టలు విమయమై పంపిన తాఖీదు చర్చించారు. సభవారు వాదోపవాదాలనే తీర్మానం పేరిపోయి డి. కొంతదర్శ జరిగి సభ్యులిద్దరు ప్రతిపాదించిన రెండు తీర్మానాలూ వీగిపోయినవి.

కావలెను

బొంబాయిలో ప్రైవేటరీ స్కూలులో క్రింద తరగతులకు బోధ చేయుటకు ట్రైనింగుపొంది, అవధానముగల ఇంగ్లీషు-తెలుగు ఉపాధ్యాయుడు గాని, ఉపాధ్యాయినిగాని కావలెను. సరియైనవారికి ఆకర్షణీయమగు అవకాశము. వయస్సు, ఆరోగ్యము, ఆరంభమునకోరుకొను కనీసపుజీతము తెల్పుచు చరఖాసులు పంపగోరెదము. బాక్సు నెం. 316 c/o ఆంధ్రపత్రిక, పో. బా. నెం. 212, మద్రాసు.

కుష్ఠు బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, నవాయి వ్యాధులకు. గ్యారంటీ చికిత్స: కాళ్లలగాను ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

అపూర్వభరతనాట్యప్రదర్శనం

కుమారి సరోజ

(తంజావూరుజిల్లా మోటారు ఇన్‌స్పెక్టరు శ్రీ కె. కేశవాచారిగారి కుమార్తె)

జమీందారు శ్రీ అల్. లక్ష్మీనరసారెడ్డిగారి (నెల్లూరు మునిసిపల్ చేర్మన్) ఆధ్వర్యమున

నెల్లూరు యల్. పి. హాలులో

14-3-45 తేది బుధవారం రాత్రి 7 గం॥లకు ప్రదర్శింపబడును.

టిక్కెట్లు: రు 5. 3. 2 & రు 1.

కొహలు! కొహలు!! కొహలు!!!

ఎక్స్‌పెల్లర్ కుబదులు



బోరియా, సార్పుకా, నువ్వులు మొదలైన ఏరకం నూనె విత్తులనుండి ఆయనను 12గం॥లలో 8½ మణుగులు నూనె తీయును. ఎలెక్ట్రిక్ మోటార్‌నుండిగాని ఆయిల్ ఇంజను నుండిగాని 10 హెచ్. పి. తో పనిచేయును. కొయ్య గానుగులతో తయారైన నూనెవత్తులకంటె దీనితో తయారైనవి నూనెలు ఎక్కువ మేలురకంగావుండును. మా కొహలు యంత్రములు ఇండియాలో అనేకవేల పనిచేయుచున్నవి. పూర్తివివరములకు వ్రాయుడు.

GURU NANAK KOHLU FACTORY,
QUEENS ROAD, AMRITSAR. (PUNJAB).



డబ్బుతో కొనగలిగిన శ్రేష్ఠమయిన సిగరెట్లు బాగా పదును చేసిన నాణ్యమైన వర్జీనియా పొగాకుతో చేయబడినవి.

W. D. & H. O. WILLS. BRISTOL & LONDON.

NC/17

Twines & Threads for all purposes

గృహిణులు, మగువరాలు, గుర్రం కీడులుచేయువారు, మొరతైన వారందరు బట్టుదారంయిచ్చు. లోపలనివాళ్ళ ఒత్తులు నులమిచ్చు. గాలిదుమం ఒత్తులనులమిచ్చు. గోళీ (కెర్ ఒత్తులు నులమిచ్చ కోహినూర్ టిటివున్నట్లయితే, అది ఆదారాల నాణ్యతను, బలాన్ని, పొడవాలు మనలాంటికి పూరియని తెలుసుకొందురు. కోహినూర్ రకం దారాలనే అడిగి కొనుక్కుంటే మిక్కిలి లాభకరం.

Kohinoor
SEWING THREADS & TWINES

Enquiries to:-
NAHALCHAND LALOOCHAND
Baria Building, Pydhonie, BOMBAY.
Sadar Bazar, Delhi; Bazar Bikanarian, Amritsar; Buranpuri Bhagol, Surat.
Distributors for Mysore State:
Himatlal Laxmichand & Co., Kumbhar Peth, Bangalore.

29

రిజువైన్ ఔషధక్రమముచే

యౌవనపు

ఆనంద దినములు

తిరిగి పొందండి.

యౌవనం తిరిగి పొందేది ఎట్లు?

ఆశ్చర్యమేమంటే యౌవనం వారంరోజులలో తిరిగి సమకూరుతుంది కాని ఈ వారంరోజులూ నిష్కర్షగా ఆత్మనిగ్రహం అవలంబించాలి. కాబట్టి ఇలా నిగ్రహించగలవారి ఈ ఔషధం ఉపయోగించాలి. మొదటిరోజునే ఒక అద్భుతమైన మార్పు కనబడుతుంది. చెయ్యవలసిందంతా దీనిని వారంరోజులు నిగ్రహించటం. ఆ పైన సంవత్సరాలతరబడి మీకు తిరిగి జవసత్వాలు లోపించవు. రెండు మందులున్నవి - ఒకటి లోపలకు పుచ్చుకునేది, రెండవది పైపూతకు. ఈ ఔషధ క్రమమంతా కలిసి రిజువైన్ అని ప్రసిద్ధిపొందింది. లోపలి మందు మొదటి మోతాదే సర్వసంపూర్ణమైన మార్పు ఆరంభమైనట్లు వహత్తరంగా పనిచేస్తుంది పైపూత మందుకూడా మొదటిరోజునుంచే అద్భుత శక్తి చూపిస్తుంది. మనిషినిర్వీర్యపోతాడు. ఏమంటే ఒక సముద్రమంత శక్తి, ఉత్సాహం, విద్యుత్ప్రవాహంగా పొంగివస్తుంది. ఈ ఔషధములను ఆరోగ్యవంతుడుపయోగించినా అతడు పూర్తియౌవనం ఆనందిస్తాడు.

వెల: పూర్తి క్రమం రు. 5/- పోస్టేజి అ. 10/-లు అదనము.

7 రోజులు పూర్తిగా ఆత్మనిగ్రహం అవలంబిస్తామని వాగ్దానం చేసే వారికే ఈ మందులు పంపబడుతవి.

Address to - AKSIRI DAWAKHANA,
Kalan Mahal (A. P. M.) P. B. 41, DELHI.

సరుకు సురక్షితముగా చేరును



రాక పోకలందు సరుకు భద్రముగా యుండుటకు జె. కె. నారసంచులు జె. కె. మడతగుడ్డలు ఉపయోగించండి.

విశేషముగు బరువును నిండుటకును, బ్రద్దలు కాక యుండుటకును, కారకుండా యుండుటకును, మిక్కిలి బలముగా యుండుటకును లూగోనె సంచులు ప్రత్యేకమైన గట్టి నారతో దృఢముగా నేయబడినవి.

ప్రతి సామానుకు తగినట్లు, అన్ని సైజులలో, వివిధరకములలో ప్రత్యేక పనులకు కూడ అడ్డరు ప్రకారము సంచులు తయారుచేయబడును.

జె. కె. జూట్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్
కాన్పూరు.
జె. కె. నారసంచులు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, G. T. Madras.

ఉ॥ వి॥ జిల్లాలో ఆరోగ్య శాఖోద్యోగులసంచారం

శ్రీకాకుళం, మార్చి 10: ప్రాంతీయ మలేరియా ఇన్స్పెక్టర్ శ్రీ నిత్యానందం పిళ్ళై, మద్రాసు గవర్నమెంటు ఆరోగ్య శాఖోద్యోగి శ్రీ పి. వి. జార్జి మొన్న నిక్కడికివచ్చారు. ఈ జిల్లా ఆరోగ్యోద్యోగితోనూ స్థానిక ఆరోగ్యోద్యోగితోనూ జిల్లాలోని ఆరోగ్య పరిస్థితినిగురించి సంప్రతించారు

నిన్న కళింగపట్నం చుట్టుపట్ల పల్లెలకుపోయి ప్రజల పరిస్థితులను పరిశీలించారు.

జార్జిగారు స్థానిక మునిసిపల్ హైస్కూల్ ఉపాధ్యాయులకు సలహాలిస్తూ, మంచి పుష్టికరమైన ఆహారం భుజించాలని పిల్లలకు బట్టల్లోనూ, శరీరంలోనూ బోధించాలన్నారు.

ప్రస్తుతం ఇక్కడ కొరుకుతున్న విశూచి పురుగులతో, తుంటెలుకట్టి కడుపు కొడుతున్నాయనీ, అందుచేత పెద్దలూ పిన్నలూ కాళ్ళకుపుండా తినకుండా నున్నారని ఉపాధ్యాయులు తెలిపారు

కోస్తాప్రాంతపు పల్లెల ఆరోగ్య పరిస్థితులనుగురించి తుపాకీరక్షణ సంఘ కార్యదర్శి శ్రీ బలిజేపల్లి నాగేశ్వర శాస్త్రిగారిద్వారా తెలుసుకొన్నారు.

పరిశుభ్రతలున్నూ, ఇటీవలనే ప్రత్యేకంగా నియమించబడిన డాక్టర్ జగ్గారావుగారున్నూ, వివిధ తాలూకాలలో సంచరించనున్నారు.

రాష్ట్రప్రజల ఆరోగ్యం

ఫిబ్రవరి 24 తేదీ పర్యంతపు వారంలో కలరా, మసూరి, ప్లేగ్ వ్యాధులవల్ల మద్రాసు రాజధానిలో 935 మంది మరణించారు

వ్యాధి	సోకినవారు	చావులు
కలరా	107	401
మసూరి	2362	473
ప్లేగు	78	61

ఆంధ్రజిల్లాలలో కర్నూలు, కృష్ణా, అనంతపురం, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కలరా వ్యాపించి వుంది విశాఖపట్నం, గుంటూరు, ఉభయ గోదావరులు, నెల్లూరుజిల్లాలలో మసూచికం వ్యాపించింది. అనంతపురంలో ప్లేగున్నది

హిందూపురం

హిందూపురం ఊరిలోనున్నూ, ఈతాలూకాలోను నలుగైదుసార్లకు కలరా తగిలింది. ప్లేగువల్ల ఊరువదిలిపోయినవారు ఊరిలోనికి రాగలందులకు నెలాఖరలోగా అనుమతి లభించవచ్చును.

నిడదవోలు

ఈ ఊరిలోను, చుట్టుపట్టులను మసూచి హెచ్చుతున్నది. భీడవల్లి రాజారావుగారు కనిపెట్టిన 'సేవ' అనే మందున ధర్మాత్ములు ఉచితంగా ఇస్తున్నారు.

పోరి

తూర్పు గోదావరి జిల్లా పోరి గ్రామములో కలరా, మసూచి వ్యాధులున్నవి. 20 మందికి కలరా సోకి 8 గురు చనిపోయారు, మసూచికలన ఇద్దరు చనిపోయారు.

మార్కాపురం

ఈ తాలూకా గ్రామాల్లో ప్రబలిన కలరా వ్యాధి తగ్గినది. కొత్తకేసులు లేవని తెలుస్తున్నది.

ఒంగోలు

ఒంగోలు తాలూకా సముద్ర ప్రాంతములో మసూచికం వ్యాపించినది. 146 మందికి సోకి 52 మంది మరణించారు. రాజుపాలెంలో హెచ్చుగా ఉంది. ఒంగోలు తాలూకా, కొత్తపట్నం మలేరియా నివారణ కమిటీకి ధర్మపరులు విరాళాలు పంపమని తాలూకా రైతు సంఘం కార్యదర్శి యం. కేశవులుగారు వ్రాస్తున్నారు.

నంద్యాల

ఫిబ్రవరి నెలాఖరువరకు నంద్యాలలో రోజుకు 20 మందికి కలరా తగులు చుండెను; కాని ఇపుడు తగ్గుచున్నది. మార్చి మొదటి 7 రోజులలోను 38 గురికి మాత్రం సోకెను. వ్యాధి ప్రారంభంనుంచీ దాదాపు 225 మందికి సోకి 70½ మంది మరణించారు. అగంతుకంగా శ్రీశైల యాత్రీకులుగా వచ్చిన వారిలో 250 మందికి సోకి 100 గురు మరణించారు.

నాగార్జునకొండ శిల్పాలు

నాగార్జునకొండ శిల్పాలను గురించి ఆంధ్రప్రముఖులతో సంప్రదించే నిమిత్తం ఆర్కియాలజీ డైరెక్టర్ జనరల్ ఈ 15 తేదీన గుంటూరు రానున్నారు. ఆ నాటి సాయంత్రం 6 గంటలకు హిందూ కాలేజీలో ఆంధ్రేతిహాస పరిశోధక మండలివారు సభ యేర్పరచారు. ఈ విషయాభిలాషకులు ప్రముఖులందరూ సభకు రావలసిందని, రాలేనివారు తమ అభిప్రాయాలు లిఖించి పంపితే డైరెక్టర్ జనరలకు తెలుపగలమని మండలి కార్యదర్శి మారేమండి రామారావుగారు వ్రాస్తున్నారు.

ఆంధ్ర రైతాంగ విద్యాలయం

ఏప్రిల్ 15 న ప్రారంభం

నిడుబ్రోలు, మార్చి 9: శ్రీయస్. జి. రంగాగారు ప్రిన్సిపాలుగా ఏప్రిల్ 15 నుండి ఆరు మాసాల పాటు ఆంధ్ర రైతాంగ విద్యాలయం ఇక్కడ నిర్వహింపనున్నారు. ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం (రిజిస్టర్డు) ప్రధాన కార్యదర్శి నన్నపనేని వేంకటసుబ్బయ్యగారికి (నిడుబ్రోలు, గుంటూరు జిల్లా) అని వ్రాసి విద్యార్థులుగా చేరదలచువారు విద్యాలయ సమాచారం తెలుసుకోవచ్చును.

వేసవిలో విద్యార్థులవిధి

నిర్మాణ కార్యక్రమం అంటే విద్యార్థి కాంగ్రెసువారు ఆసక్తి చూపుతున్నందుకు హర్షిస్తూ కృష్ణాజిల్లా కాంగ్రెసు ఎసెంబ్లీ అభ్యర్థియగు శ్రీ కాశీనాథుని పూర్ణ మల్లి భాగ్యనుడుగారు ఇలా వ్రాస్తున్నారు.

నిర్మాణ కార్యక్రమం సవ్యంగా నిర్వహించటానికి ముందు స్థితిగతులు సవ్యంగా తెలుసుకోవాలి కనుక నిర్మాణ కృషి సంబంధించినంతవరకు గ్రామాల స్థితిగతులు ఎలా ఉన్నది గ్రహించాలి. ఇది విద్యార్థులకు అలవికానిదేమీకాదు. జట్టుకు 5 గురు చొప్పున నూరుజట్టు ఏర్పడితే కృష్ణాజిల్లా 1100 గ్రామాలలోను పేసంగ్రెసెలలు రెండు నెల మధ్యలో ఈ సర్వే పూర్తి కావచ్చును. జట్టుకు 11 గ్రామాల చొప్పున పంచుకోవచ్చును.

ఎక్కడికక్కడే ఉన్న విద్యార్థులు ఇంటికు పూంకోడం మంచిది. ఎవరూ లేరుచోటికి కొత్తవారు పోవలసియుంటుంది. జిల్లాకాంగ్రెస్ ఎసెంబ్లీ సర్వవిధాలా తోడ్పడుతుంది. యువకాంగ్రెసువారు కూడా సాయపడవచ్చును.

ప్రతిగ్రామానికి జనాభా ఎంత? పరిశ్రమలేవి, వ్యవసాయ సందర్భాలు ఎలా ఉన్నవి. మొదలైన అంశాలతో పత్రికలు తయారుచేయవలసి ఉంటుందని శ్రీ మల్లిభాగ్యనుడుగారు దీర్ఘ ప్రశ్నావళి ఒకటి సూచించారు.

విద్యార్థుల సేవాధర్మం

ఉత్తర విశాఖలో వైద్య సహాయం చేయనెంచి ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్‌వారు గుంటూరు కృష్ణా పశ్చిమ గోదావరిజిల్లాలలో చికిత్స శిక్షణాలయములు పెట్టనున్నారని ఫెడరేషన్ కార్యదర్శి యస్. వి. నరసయ్యగారు వ్రాస్తున్నారు. 25 గురు విద్యార్థులను తర్ఫీదుచేసి పంప నిశ్చయించి [illegible] కనుక వేసవిలో ఉత్తర విశాఖ [illegible] సేవించదలచిన విద్యార్థులు [illegible] ఫెడరేషన్ కార్యదర్శికి, గవర్నరుపేట, బెజవాడకు వ్రాసి తెలుసుకోవచ్చును.

గ్రామసేవాసంఘం

చేకాగీత పరిశ్రమకు విరాళం

రాజమహేంద్రవరంలోని గ్రామసేవా సంఘ వార్షికసభ 6 తేదీని విక్రమహాలులో యం. వి. ఆర్. అనహారాచారిగారి అధ్యక్షతన జరిగినది. వార్షికనివేదిక చదివి బుద్ధవరపు సూర్యనారాయణమూర్తిగారు ఖాదీ స్వయంపోషక విధానము ఎలా అమలు జరుగుచున్నది, వివరించారు. రెండు వేల రూపాయలు కిమ్మతుచేసే చేకాగీత పరిశ్రమ పరికరాలను, అనహారాచారిగారు సేవాసంఘానికి విరాళమిచ్చారు.

యం. వి. అనహారాచారిగారు అధ్యక్షులుగను వెన్నేటి సత్యనారాయణ, బుద్ధవరపు సూర్యనారాయణగారులు కార్యదర్శులుగను ఎన్నికలు జరిగినవి.

వ్యాపారులకు శిక్షలు

కర్నూలు ఎడిషనలు మేజిస్ట్రేటు పి. శ్రీనివాసశెట్టి అనే వర్తకునికి 475 రూపాయలు జుల్మానా వేశారు. ఈ వర్తకుడు వార్నీషులను అధికలాభాలకు విక్రయించినందుకును, ధర తెలుపక ఫేస్ పౌడరు అమ్మినందుకును ఇలా శిక్షించారు.

యస్. జి. అయ్యప్పఅనే ఇతువర్తకుడు కర్నూలులో సైకిలును హెచ్చు ధరకు అమ్మినందున మేజిస్ట్రేటు 200 జరిమానా విధించినాడు.

సోడాఫ్యాక్టరీ. కే. శంకరరావు లైసెన్సులేక ఆస్పిరిమాత్రలు అమ్మినందుకు కర్నూలులో రూ 100 లు జుల్మానా వేశారు.

విడాకులుండాలి

గుంటూరులో 9 తేదీన వేదాంతం నరసింహాచార్లుగారి అధ్యక్షతన ప్రస్తుత హిందూ చట్టసవరణ సమయమై కె. నరసింగరావుగారు ఉపన్యసించారు. తరువాత పలువురు న్యాయవాదులు చర్చజరుపగా, సగోత్ర వివాహములు చట్టబద్ధం కావలెను, సమిష్టిగుటుంబ పనికిరాదు, స్త్రీలకు సమానహక్కులు కలగాలి, విడాకులుండాలి అనేది బహు జనాభిప్రాయంగా తేలింది.

మదరాసు రేడియో

మార్చి 13 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30; సా॥ 5-30 టి. శ్యామల మ॥ 2-10; సా॥ 7-15 యస్. వి. కుసరరావు. మ॥ 2-30 టి. సీత మ॥ 3-0 సా॥ 4-30 యం. పి. నరసింహాచారి రా॥ 8-0 యస్. వి. పార్థసారథి రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. 6-50 రంగస్థలం కార్యక్రమం సా॥ 7-15 గ్రామీయులకై ప్రసారం.

మార్చి 14 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 6-50 టి. పిచ్చహారి (నాగస్వరం) మ॥ 1-0 సా॥ 5-30 టి. యస్. మహాదేవన్ మ॥2-10 అర్. చంద్రసింగు 2-30 సి. వి. ధనలక్ష్మి 3-0 యస్. ఫి. సుబ్రహ్మణ్యస్వామి సా॥ 7-15 రా॥ 8-15 టి. జ్ఞానాంబాళ్ రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు సా॥ 7-0 తెలుగులో యువ విమర్శ (కే. సుబ్రహ్మణ్యం) సా॥ 7-15 గ్రామీయుల తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 యం. కే. నటరాజయ్యరు సా॥ 6-0 రాళవార్యకచ్చేరి రా॥ 8-0 మదరాసులోవలె. (యస్, వి. పార్థసారథి) రా॥10-0 రికార్డులు. (మార్చి 13)

సా॥ 5-0; రా॥ 8-15 బి. కే. విశ్వనాథ శర్మ సా॥ 6-0 రా॥ 8-45 కే. యస్. తిరువేంగడం అయ్యంగారు. (మార్చి 14)

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 12:

వేరుపెనగ: (531 పౌ॥ రూ॥ 1-8 ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెషినవప్పు రిలీ ఆపినువెం 57-12-0 59-7-0 వేరుపెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1-8 తెక్కురకం 152-0-0 ఎక్సు పెల్లర్ (పేల్స్ టాక్సుతో సహా) 164 0-0 పెంకాయ నూనె 38 పౌనుగం డబ్బా 1-8 స్టాకులేదు కొబ్బరి కాయలు (ఏలోనురకం) 1100-8 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగంటి 200-0-0. తక్కెర: కాన్పూరు 52-6-0 53-1-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-8 (చిల్లరధర) 49-6-0 పెట్లా బంగారు తులం 72-8-0. సీసువెండి తులము 100-8 (రెడి) 128-0-0 తులం వెండి 1-8 1-5-0. పేల్సుటాక్సు ప్రత్యేకం.

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0. 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొత్తరి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం కొచ్చిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 32-8-0.

వైద్య పట్టభద్రులు

(మెడికల్ గ్రాడ్యుయేట్స్)

యుద్ధము సాగుచున్నది...

యుద్ధము సాగునప్పుడు అనేక మందికి గాయములు తగులుట తప్పదు. వారు తిరిగి ఆరోగ్యము పొందవలెను సైనిక వైద్యులు అనేక వందల మంది తమ ఉద్యోగములలకు కొత్త ప్రయోజనమున్నదని తెలుసుకొనుచున్నారు. సైనికులకు సేవ చేయుము వారు మంచి శిక్షణ, అనుభవము పొందుచున్నారు. ఇది సాధారణ వైద్య వృత్తియందు లభించవు. వైద్యమునందు పట్టభద్రులయినవారు ఇండియన్ ఆర్మీ మెడికల్ కోర్‌లో పని చేయుటకు ఇంకా అవసరముగా కావలసియున్నారు. మీరు వెంటనే దరఖాస్తు చెయ్యవలెను.

యోగ్యతలు: బ్రిటనులో ఆమోదించబడినట్టిదిగాని. ఇండియా మెడికల్ కౌన్సిలువారు ఆమోదించినట్టిదిగాని ఒక డిగ్రీ యుండవలెను. ఇవికూడ ఆమోదించబడినవి— డి. ఎమ్. అండ్ ఎస్. (మెడ్రాస్); ఎల్. ఎమ్, అండ్ ఎస్. (పంజాబు); ఎమ్. సి. పి. అండ్ ఎస్. (బొంబాయి); ఎమ్. ఎమ్. ఎమ్. (బెంగాల్); ఎమ్, ఎస్. ఎమ్. ఎస్. (యు. పి./పంజాబ్); ఎం బి. బి. ఎస్. (మైసూరు అండ్ ఉస్మానియా). లేదా. ఆమోదించబడిన విదేశముల డిగ్రీలు. దరఖాస్తుదారులు మిలిటరీ విధిని నెరవేర్చుటకు తగియుండి. సాధారణముగా 45 సంవత్సరముల లోపున వయస్సు కలిగి యుండవలెను. ఎన్నబడినవారు ఐ. ఎమ్. ఎస్ గా నియమింపబడి, వెంటనే ఇండియన్ ఆర్మీ మెడికల్ కోర్‌కు పంపబడుదురు. వారికి ఐ. ఎమ్. ఎస్. ఉద్యోగులకు యుండు హక్కులన్నియు యుండును.

జీతము: లెఫ్టనెంటుకు నెలకు రు. 450 లు మొదలు లెఫ్టనెంట్ కర్నల్‌కు నెలకు రు. 1350 ల వరకు జీతము లున్నవి. ఆమోదించబడిన స్పెషలిస్టులుగా నియమించబడువారు జీతముతోకూడ నెలకు రు. 100 ఎక్కువ యివ్వబడి యోక్టింగు [illegible] నియమించబడుదురు. గ్రేడెడ్ స్పెషలిస్టులకు యాక్టింగు రేంకు లేక రు. 10 లు అదనముగా యివ్వబడును. ఛార్జి, లేక కమాండు జీతము స్పెసియల్ ఉద్యోగములకు నెలకు రు. 30 లు మొదలు రు. 240 వరకు గలదు.

బాటిల్ అలవెన్సు రు 133 లు అశ్వాన్ను జీతము రు 300 లు వరకు మొదట ఉద్యోగములో చేరునప్పుడు యివ్వబడును.

ప్రస్తుత నిబంధనల ప్రకారము అలవెన్సులు

విదేశములకు వెళ్లుటో అదనముగా నెలకు రు. 150 లు మొదలు రు. 400 లు వరకు ట్రావెలింగు అలవెన్సులు. నెలవు సౌకర్యములు భారత సైనికోద్యోగులకు యివ్వబడినట్టే యివ్వబడును. మొదటి సంవత్సరంలో చేసిన పనికి గ్రాట్యుయిటీ రు. 2000 లు లేదా రు. 1000 లు (వైద్యులు తమ పట్టాలను 1940 కు పూర్వము పొందిరో, ఆ తదనంతర పొందిరో దానినిబట్టి ఇది యుండును.) అటు తరువాత పూర్తిగా ఉద్యోగము చేసిన ప్రతి ఒక సంవత్సరమునకు ఒక నెల జీతము గ్రాట్యుయిటీగా యివ్వబడును. అవయవ నష్టము, కుటుంబము, వితంతువు పెన్షనులున్నూ, పిల్లల చదువుల అలవెన్సులు, ఇండియన్ మెడికల్ సర్వీస్‌లో తెల్పబడినట్టు యివ్వబడును.

సైనిక యుద్యోగపు లాభములు.

సైన్యములో అతి ఆధునిక వైద్య పరికరములలో ఇండియన్ మెడికల్ కోర్‌లో పనిచేయువారు మంచి అనుభవము సంపాదించెదరనీ, యుద్ధానంతరపు వైద్యవృత్తిలో ఇది వారికి చాలా ఉపయోగమనీ అందరు అంగీకరించిన విషయము.

రాష్ట్రీయ వైద్యశాఖవారియొద్దనుంచి (సర్జెన్ జనరల్, లేక ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ హాస్పిటల్స్) గాని, ఆఫీసర్స్ కమాండింగ్, ఇండియన్ మిలిటరీ హాస్పిటల్స్ వద్దనుంచిగాని, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, జి. హెచ్. క్యు., న్యూ ఢిల్లీ వద్దనుంచిగాని, డైరెక్టర్ జనరల్, ఇండియన్ మెడికల్ సర్వీస్, న్యూ ఢిల్లీ వద్దనుంచిగాని వివరములు పొందవచ్చును.

Indian Army Medical Corps

79 సంవత్సరముల అనుభవముతో చేయబడిన నాణ్యమైన అన్ని రకాల పెట్రోలియం ద్రవ్యములు.

స్టాండర్డ్ - వాక్యూమ్ ఆయిల్ కంపెనీ
(కంపెనీ వాటాదార్ల బాధ్యత పరిమితమైనది)